VISALAANDHRA VIJAYAWADA; PHONE : NO. 376

ఉదయం

విశాలాంధ్ర

** 4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A-193

సంపుటి 9] విజయవాడ * 9 మే 1960 * సోమవారం [సంచిక 41

For Iris INKS CONTACT
AUTHORISED DEALER & STOCKIST
భారత్ ఆజాద్ బుక్ డిపో & స్టేషనరీ.
మెయిన్ రోడ్ మహబూబ్‌నగర్

పారిస్‌లో గంటసేపు
డిగాల్, నెహ్రూల సంభాషణలు

పారిస్, మే 8

భారత ప్రధాని నెహ్రూ, ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ నేడు గంటసేపు సంభాషణలు జరిపారు. ఫ్రాంక్, సర్వేరు దేశాల సంబంధాలు, నిరాయుధీకరణ, జర్మనీ మొదలగు సమస్యలను గూర్చి వీరు చర్చించారని అధికారుల ద్వారా తెలుస్తున్నది.

రష్యాపై అమెరికా విమానం ఎగరడం గూఢచారి పనికోసమే

సోవియట్ సీమాతిక్రమణ చేసిన విమానంపై అమెరికా విదేశాంగశాఖ ప్రకటన

అమెరికా విదేశాంగశాఖ చేసిన ప్రకటనలో ఇలావుంది.

"వాషింగ్టన్‌లోని అధికారులకు సంబంధించినంతవరకు ప్రధానికృశ్చేవ్ చెప్పిన విధంగా (విమానం) ఎగరడానికి ఎలాంటి అధికారమూ లేదు.

"ఏది ఏమయినప్పటికీ ఇనుపతెర వెనుక ఇప్పుడు మాటుపడివున్న సమాచారాన్ని సంపాదించే ప్రయత్నంలో నిరాయుధమైన యు-2 అనే పౌర విమానం ఒకటి సోవియట్ భూమిమీద ఎగిరినట్లే కనిపిస్తోంది"

సోవియట్ భూభాగంమీద ఎగురుతూండగా ఒక రాకెట్ ప్రయోగంతో దానిని నేల కూల్చారని ప్రధాని కృశ్చేవ్ చెప్పిన విమానం గూఢచారి పనికోసమే వినియోగింపబడిందని అంగీకరించడమే యీప్రకటన అర్థమని అధికారవర్గాలు చెబుతున్నాయి.

(ఇంతకు పూర్వం, ఈ విమానం వాతావరణ పరిశీలనకోసం జాతీయ వాతావరణ పరిశోధక సంస్థచే వినియోగించబడినదనీ, ప్రాణవాయువు లోపించినందున విమాన చోదకుడు స్పృహతప్పివున్న సమయంలో ఆ విమానం సోవియట్ భూమిమీదికి పోయియుండవచ్చునీ అమెరికా అధికారులు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే. —సం.)

ఇప్పుడు అమెరికా విదేశాంగశాఖ వారు ఈ విషయమై మాట్లాడుతూ అన్ని దేశాలు గూఢచారి పనులు చేయడం మామూలేననీ, అందులో రహస్యంగానీ, విశేషంగానీ ఏమీ లేదంటున్నారు

"స్వేచ్ఛా ప్రపంచంకంటే అత్యధికంగా సోవియట్ దేశం తన రహస్యాలను కాపాడుకొంటున్నందువల్ల న్యాయమైన జాతీయ రక్షణకోసం ఇలాంటి చర్యలు తీసుకొనే అవసరం కలుగుతోంది" అని అమెరికావారి ప్రకటన ఒక వివరణ తెలిపింది.

ఆ తర్వాత 1955 లో హఠాత్తుగా వచ్చే దాడుల ప్రమాదాన్ని తగ్గించే చేయడానికని చెప్పి అధ్యక్షుడు ఐసెన్‌హోవరు ఆకాశంలో ఏదేశానికీ సరిహద్దులుండరాదని చేసిన ప్రతిపాదనను యీ ప్రకటన ప్రస్తావించి, యీ ప్రతిపాదనను సోవియట్ ప్రభుత్వం నిరాకరించిందని తెలిపింది

"హఠాత్తుగా సంభవించే దాడుల ప్రమాదం వుండబట్టే యీ యు - 2 లాంటి నిరాయుధమైన విమానాలు గత నాలుగేండ్లుగా స్వేచ్ఛా ప్రపంచపు ఎల్లలమీద ఎగురుతూన్నాయి" అని ఆ ప్రకటన చెబుతోంది.

పరిశీలకుల భావం

అమెరికా విదేశాంగ కార్యదర్శితో పాటు అందరు ఉన్నతాధికారులు పదకొండు గంటలపాటు సమాలోచించుకొని యీ ప్రకటన చేయడం, దానిని అధ్యక్షుడు ఐసెన్‌హోవరు స్వయంగా ఆమోదించడాన్ని బట్టి, దీని అర్థం అలాంటి గూఢచారి పని జరిగినట్లు అధికారిత్యా ఆమోదించడమేనని ఇక్కడి పరిశీలకులు అభిప్రాయం పడుతున్నారు. అంతేగాక మరొకదేశంలో ఖచ్చితంగా ఒక గూఢచారి కార్యం జరిగినట్లు ఒక ప్రభుత్వం అంగీకరించడానికి కూడ ఇదే మొదటి ఉదాహరణ.

ఇంకొక ముఖ్యమైన విషయం మేమిటంటే వాషింగ్టన్ అధికారులప్రమేయం లేకుండా యీ విమానం ప్రయాణం చేసిందని చెప్పడం. దీనినిబట్టి అక్కడ స్థానిక సైనికాధికారులే స్వయంగా చొరవ తీసుకొని యీ పనికి పూనుకున్నారని అర్థం చెబుతున్నారు.

దీనంతటిని బట్టి, ఐసెన్‌హోవరు ఆశించే శాంతియుత పద్ధతులను నిరోధించి, సోవియట్ దేశాన్ని కవ్వించి,

(మిగతా 2 వ పేజీలో)

తమ రక్షణకోసం సోవియట్ రహస్యాలు ఆచూకీ తీయవలసి వస్తున్నదట!

వాషింగ్టన్, మే 7

"ఇనుపతెర వెనుక" సమాచారం సేకరించడంకోసం సోవియట్ దేశంమీదికి అమెరికా విమానం వెళ్ళినమాట నిజమేనని అంగీకరిస్తూ అమెరికా విదేశాంగశాఖ నేటి రాత్రి ఒక ప్రకటన చేసింది.

ఆ విమాన చోదకుడు గూఢచారి పనిచేయడానికి వచ్చినట్లు అంగీకరించాడని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ చెప్పిన వివరాలను 11 గంటలపాటు అధ్యయనం చేసి, పరిశీలించిన మీదట యీ నడ్డ్లుమైన "వివరణ" వెలువడింది. దీనికి అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఆమోదమున్నదనికూడ ఆప్రకటన తెలిపింది.

ఖండాంతర రాకెట్లకు సైన్యాధికార వర్గం
ప్రధాని కృశ్చేవ్ ప్రకటన

లండన్, మే 7

ఖండాంతర రాకెట్ ప్రయోగాలకు ఒక ప్రత్యేక సైన్యాధికార వర్గాన్ని ఏర్పాటు చేస్తున్నామనీ, సోవియట్ యూనియన్ ఇప్పుడు పూర్తిగా వైర్లెస్ రాకెట్లమీదనే ఆధారపడదలచుకున్నదనీ ప్రధాని కృశ్చేవ్ నేడు సుప్రీంసోవియట్ సమావేశంలో తెలియజేశారు.

కనీస వేతనాల సలహాబోర్డు సమావేశం

హైదరాబాద్, మే 7

ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల సలహాసంఘం ఏడవ సమావేశం ఈనెల 11 న లేబర్ కమిషనర్ ఆఫీసులో (హైదరాబాద్) జరుగనున్నది.

నిర్మాణపుపని, రోడ్డుకూలీల ఉద్యోగ వసతి, కనీస వేతనాలు నిర్ణయించేందుకై ఏర్పడ్డ కనీస వేతనాలసంఘ నివేదికను ఈ సమావేశంలో చర్చిస్తారు.

"చౌ-నెహ్రూ పునస్సమావేశం ఊహాతీతం": ప్రధాని నెహ్రూ ప్రకటన

లండన్, మే 7

చైనాప్రధాని చౌ ఎన్ లైని తాను మరోసారి కలుసుకోవడం అనేది ఊహాతీతమైన విషయమని ప్రధాని నెహ్రూ నే డిక్కడ భారతీయ పాత్రికేయులతో చెప్పారు.

అయితే అలాంటి సమావేశం జరగడానికిముందు సరిహద్దు సమస్యకు సంబంధించిన చారిత్రిక యథార్థాలను భారత, చైనాప్రభుత్వాల అధికారులు పరిశీలించి, నివేదిక తయారుచేసి ఉభయ ప్రభుత్వాలకు అందజేయవలసి వుంటుందని అన్నారు.

కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సభలో చైనా - భారత వివాదానికి సంబంధించిన ప్రస్తావనలు వచ్చాయనీ, అయితే దానిపై చర్చఅటూ ఏమీ జరగలేదనీ చెప్పారు.

భారతదేశంపట్ల చైనా అనుసరిస్తున్న వైఖరిలో మార్పురావడానికి కారణమేమైనా వుంటుందని అడుగగా ఆ ప్రశ్నకిచ్చే సమాధానం కొంతవరకు ఊహామీద ఆధారపడి వుంటుందని చెప్పి, యింకా ఇలా అన్నారు:

"సిద్ధాంతరీత్యాను, ఇతరత్రాకూడా ఇంటా బయటా ఇంకా విప్లవంలో లోతుగా మునిగివున్న దేశంతో మనం వ్యవహరిస్తున్నాం. అంతేగాక టిబెట్టు ఘటనలు కూడ వారి వైఖరిని కొంతవరకు రూపొందించాయని కూడ భావిస్తాను".

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో చర్చలు జరపడానికై వారి గ్రామీణ నివాసస్థానానికి బయలుదేరిపోబోయేముందు భారతీయ విలేఖరులను ప్రధాని నెహ్రూ కలుసుకున్నారు.

గతబుధవారంనాడు పాక్ అధ్యక్షునితో ప్రధాని నెహ్రూజరిపిన సంభాషణలను గురించి అడుగగా ఇలా అన్నారు: "అది సుదీర్ఘసంభాషణలు సాగించడానికని ఉద్దేశించిన సమావేశం కాదు.

"ఆయన నన్ను కొన్ని ప్రశ్నలు వేశారు; తిరిగి నేను కొన్ని ప్రశ్నలు వేశాను. అది చాలా స్నేహంగా జరిగిన సమావేశం. తిరిగి ఆయన్ను ఇక్కడే ఇంకో సారి కలుసుకుంటానో లేదో చెప్పలేను. ఇంతవరకు ఏ నిర్ణయం జరగలేదు. పోతే యీ లోపున అనేక పనులతో కాలం గడిచిపోతోంది"

తెపుపారిస్‌లో అధ్యక్షుడుడిగాల్‌ను కలుసుకొన్నప్పుడు పురుచ్చేరిని చట్టరీత్యాకూడా భారతదేశానికి అప్పగించే విషయాన్ని చర్చిస్తారా అని విలేఖరులు ప్రశ్నించగా దానికి సంబంధించిన ప్రస్తావనరావడం జరగవచ్చునన్నారు.

ఆదివారంనాడు ప్రధాని నెహ్రూ పారిస్‌లో 8గంటలుంటారు. అధ్యక్షుడు డిగాల్‌ను శ్రీ నెహ్రూ కలుసుకోవడం ఇదే మొదలు. డిగాల్‌తో జరిపే సంప్రదింపులకు ఎజెండా అంటూ ఏమీ లేదన్నారు.

దక్షిణాఫ్రికా సమస్యపై కామన్వెల్త్ ప్రధానుల సభ ఏమి చేయబోతున్నదో చెప్పడానికి శ్రీ నెహ్రూ నిరాకరించారు. ఇప్పుడప్పుడే ఏది చెప్పడమన్నా సమంజసంకాదన్నారు.

దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రితో కానీమీ మాట్లాడలేదనీ, వారినికలుసుకొన్న కొందరు ప్రధానులతో సహా తానుకూడ వెళ్ళి జాతి దురహంకారాన్ని గురించి జరిగే సంభాషణను విన్నానని తెలిపారు.

ఆ సమావేశంనుంచి మలయా ప్రధాని అబ్దుల్ రహమాన్ వాకౌట్ చేయడం తనకేమీ తెలియదన్నారు

అక్కడ ప్రధానినెహ్రూ కొద్దిసేపు మాత్రమేవుండి, తర్వాత బ్రిటిష్‌రాణిని కలుసుకోడానికి రాజప్రాసాదానికి వెళ్ళిపోయారు. ఆ తర్వాతనే మలయా ప్రధాని వాకౌట్ చేయడంజరిగింది

దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రితో తిరిగి సమావేశమయ్యే అవకాశాన్ని గురించి అడుగగా అలాంటి సమావేశానికి ఏర్పాటుగాని, అసలలాంటి ప్రతిపాదనగాని ఏమీ లేదన్నారు.

టర్కీ కౌన్సిలియం కూడ ఇదమిద్ధంగా ఏమీ చెప్పలేదన్నారు. గత రెండు సంవత్సరాలనుంచీ టర్కీ రాబలసిందిగా తనను ఆహ్వానించారనీ, ఒకవేళ అక్కడికి వెళితే దాని నొక విశ్రాంతిగానే తాను భావిస్తున్నానని చెప్పారు.

జేకియ వ్యవహారాలమంత్రి పంత్ ఆగ్రాలో మే 7 వ తేదీన జరిగిన ఒక బహిరంగసభలో మనలను చైనా మోసంచేసిందన్నారు.

రాజగోపాలాచారిపై హక్కుల తీర్మానం
ఆంధ్రప్రదేశ్ స్పీకరుకు కాంగ్రెసు శాసన సభ్యుల నోటీసు

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, మే 8

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి చండీఘర్‌లో చేసిన ఉపన్యాసం శాసనసభా హక్కులకు భంగకరంగా వున్నందువల్ల తాము ఆయనపై హక్కుల తీర్మానం తేరున్నామని ఆంధ్రప్రదేశ్ శాసన సభలోనిన్నటి కాంగ్రెసు శాసనసభ్యులు స్పీకరుకు నోటీసు యిచ్చారు.

నోటీసు ఇచ్చినవారు శ్రీ యస్. పి శేషాద్రి, మీర్ అహమ్మద్ అలీ ఖాన్, ఆర్. నరసింహారెడ్డి, బాపన్నగారలు.

వచ్చే శాసనసభ సమావేశంలో ఈ తీర్మానం చర్చకు రావచ్చునని తెలుస్తున్నది. స్పీకరు దీన్ని జూన్ 27వ తేదీకి వాయిదా వేశారు.

హక్కుల తీర్మానం నకలును శ్రీ రాజగోపాలాచారి, శాసనసభ నాయకుడు శ్రీ సంజీవయ్య, ప్రతిపక్ష సభ్యులు శ్రీ మందరయ్య, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న, గార్లకు పంపుతూ, వారికికూడా ఈ విషయమై నోటీసు ఇవ్వవలసిందిగా స్పీకరు ఆదేశించారు.

స్పీకరు పంపించిన నోటీసుకు శ్రీ రాజగోపాలాచారి సమాధానం పంపించారని తెలుస్తున్నది. ఆయన సమాధానమూ, దీనికి సంబంధించిన పత్రాలూ శాసనసభముందు వుంచుతారు.

చండీఘర్‌లో శ్రీ రాజగోపాలాచారి ఇచ్చిన ఉపన్యాసం ఢిల్లీనుండి వెలువడే ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురించారు

అందులో శ్రీ రాజగోపాలాచారి ఇలా అన్నారు: "కాంగ్రెసు శాసనసభ్యులున్నారే, వీరిని ఏ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటైనా జైలుకు పంపించవచ్చు. వీలాటి జీవనాధారంలేనివారంతా ఇందులో చేరారు."

ఇలా ఆయన అన్నదే నిజమైతే అది పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధమేకాక ఆయన శాసనసభ్యులను చాలా అవమానకరంగాను, ఏవ్యాంగాను మాట్లాడారన్నమాట. ఆంధ్ర శాసనసభలో 301 మంది శాసనసభ్యులలో 232 మంది కాంగ్రెసు శాసన సభ్యులు. శాసనసభలోని అత్యధిక సంఖ్యాకులు రౌడీలు, దుర్మార్గులు అనే అర్థంవచ్చేలా మాట్లాడితే, అది మొత్తం శాసనసభ గౌరవానికి భంగకరం కాబట్టి ఈ ప్రసంగం, శాసనసభ హక్కులకు భంగకరమని కాంగ్రెసు శాసనసభ్యులు తమ తీర్మానంలో చెప్పారు.

శ్రీ అజయఘోష్ అనారోగ్యం
రెండురోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్ల సలహా

కలకత్తా, మే 8

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ రెండు రోజులపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని నేను డాక్టర్లు సలహా యిచ్చారు. కలకత్తాలో ప్రస్తుతమున్న విపరీతమైన వేడిఆయన అనారోగ్యాన్ని మరింత ఎక్కువ చేసింది.

ఈ విషయాన్ని తెలుపుతూ నేటి రాత్రి కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ ఒక పత్రికాప్రకటనను విడుదలచేసింది.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశంజరుగుతున్న సందర్భంలో శ్రీ అజయఘోష్‌కొద్ది రోజులుగాయిక్కడ వుంటున్నారు. శ్రీ అజయఘోష్‌ను నేడిక్కడ ప్రఖ్యాత గుండెజబ్బు నిపుణులు పరీక్ష చేశారు.

దేశ రాజకీయ పరిస్థితులు
కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి చర్చలు

కలకత్తా, మే 8

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నేడు రెండో రోజున దేశ రాజకీయ పరిస్థితిపై కేంద్ర కార్యవర్గం తయారుచేసిన ముసాయిదా తీర్మానంపై చర్చలను కొనసాగించింది.

నేడు జరిగిన చర్చల్లో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్, ఎస్. ఎ డాంగే, భూపేష్‌గుప్త, హెచ్. కె. వ్యాస్, ఎ. యస్. మల్‌హోత్రా, చంద్ర రాజేశ్వరరావు, పి. కె. వి నాయర్ మొదలుగాగలవారు పాల్గొన్నట్లు నేడు రాత్రి వెలువడిన అధికారయుతమైన పత్రికాప్రకటనద్వారా తెలుస్తోంది.

నాగపూర్ నగరంలోని ఇంతకు ముందు కట్టుబాటిత ప్రాంతాల్లో అమలులోవున్న కర్ఫ్యూ ఉత్తర్వును ఇప్పుడు అయిదు గంటలపాటు సడలించారు.

నేపాల్ విదేశాంగ విధానం
నేపాల్ కాంగ్రెస్ ఆమోదం

ఖాట్‌మండూ, మే 8

నేపాల్ ప్రధాని కొయిరాలా అనుసరిస్తున్న తటస్థ విదేశాంగ విధానాన్ని, చైనా భారత దేశాలపట్ల అనుసరిస్తున్న వైఖరినినేపాల్ కాంగ్రెసు ప్రధాన కార్యవర్గం తన పార్టీ మహాసభలో ప్రవేశపెట్టిన నివేదికలో బలపరచారు.

నివేదికలో ఇలా ఉంది:

"నేపాల్ భౌగోళికంగా భారత చైనా దేశాల మధ్య ఉంది. కాబట్టి అది చాలా జాగ్రత్తగా తన మార్గాన్ని నిర్ణయించుకోవలసి వుంటుంది. ఇరుగు పొరుగున ఉన్నదేశాలు ఒకదానితో ఒకటి ఘర్షణ పడుతున్నప్పుడు నేపాల్ చాలా ఇబ్బందుల పడిపోతుంది. దురదృష్టవశాత్తు ప్రస్తుతం అదేపరిస్థితుల్లో వున్నాము. ఇలాంటప్పుడు క్రియాత్మకమైన తటస్థ విధానం అవలంబించడం చాలా క్లిష్టమయిన పని".

విశ్వకవి రవీంద్రుని 99 వ జన్మదినం
కలకత్తాలోనూ, తదితర పట్టణాల్లో ఉత్సాహపూరితమైన ఉత్సవాలు

కలకత్తా, మే 8

కలకత్తా నగరంలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ నేడు విశ్వకవిరవీంద్రనాథ్ టాగూర్ 99 వ జన్మదినోత్సవం వివిధ సంస్థల ఆధ్వర్యాన ఎంతో ఉత్సాహంగా జరిగింది.

కలకత్తాలో వారంరోజులపాటుజరిగే ఈ ఉత్సవాలకు కేంద్ర విద్యాశాఖామంత్రి డాక్టర్ శ్రీ మౌలీ ప్రారంభోత్సవం జరిపారు.

ప్రాంతీయత, కులమత, జాతి దురభిమానాలకు స్వస్తిచెప్పి రవీంద్రకవి యిచ్చిన విశ్వసౌభ్రాతృత్వ సందేశాన్ని ఆచరణలో పెట్టడం మన కర్తవ్యమని డాక్టర్ శ్రీ మౌలీ ఉద్బోధించారు

నేడు కలకత్తాలో అనేకచోట్ల జరిగిన రవీంద్ర జయంతి ఉత్సవాల్లో ఆయన రచనలను చదివి వినిపించడం, పాటలు పాడటం, ఆయన నాటకాలను ప్రదర్శించడం వగైరా కార్యక్రమాలు జరిగాయి.

ఆలిండియా రేడియో కలకత్తా కేంద్రంవారు ఈరోజే రవీంద్రుని జీవితానికి రచనలకు, కార్యకలాపాలకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేశారు.

ఇక్కడ ప్రస్తుతం సమావేశమవుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి రవీంద్రునికి తన దేశీయులను తెలుపుకూడ ఒక తీర్మానంచేసింది. బహుముఖ ప్రజ్ఞావంతుడైన రవీంద్ర మహాకవి తన రచనలద్వారా భారత ప్రజలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఉత్తేజపరచారనీ, వివిధదేశాల మధ్య శాంతియుత సహజీవనసిద్ధాంతాల కోసం కృషిచేశారనీ, ప్రథమ సోషలిస్టు రాజ్యమైన సోవియట్ దేశంపట్ల మిత్రుడుగా వ్యవహరించారని ఆ తీర్మానంలో కొనియాడారు.

పాట్నాలో జరిగిన బహిరంగసభలో బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కృష్ణసిన్హా ప్రసంగిస్తూ రవీంద్రకవి పాశ్చాత్య దేశాలకు ప్రాచ్యంలో ఉత్తమమైన దానినంతటినీ అందజేశారన్నారు. ఆ విధంగా రవీంద్రుడు ప్రాచ్య ప్రపంచానికి వైతాళికుడయ్యారన్నారు.

రవీంద్ర జయంతి ఉత్సవాలు బొంబాయి, మద్రాసు, షిల్లాంగ్, తదితర ప్రదేశాల్లో కూడా ఉత్సాహవంతంగా జరిగినట్లు ఇక్కడికి వార్తలు అందాయి

శాంతినికేతనంలో

శాంతినికేతన్, మే 8

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూరు 99 వ జయంతి ఉత్సవాలను నేడిక్కడ శాంతినికేతనంలో జరిపారు.

పారిస్‌లో శ్రీ నెహ్రూ
ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్‌తో భేటి

పారిస్, మే 8

భారత ప్రధాని నెహ్రూ విమానంలో నేడిక్కడికి వచ్చారు. వారు ఇక్కడ ఈ రోజు ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్‌తో సంభాషణలు జరిపారు.

పారిస్ నుండి వచ్చి లండన్‌కు తిరిగి వెళ్ళేలోగా శ్రీ నెహ్రూ ఫ్రెంచి ప్రధానితోనూ విదేశాంగ మంత్రులతోనూ చర్చలుజరుపుతారు శ్రీ నెహ్రూ బ్రిటన్ రాణి ఎలిజబెత్ సొంత విమానంలో ఇక్కడికి వచ్చారు. డిగాల్ కోర్కెపై ప్రధాని నెహ్రూ పారిస్ వచ్చారని ఇక్కడి భారతరాయబారి కార్యాలయం ప్రకటించింది.

నెహ్రూ ఇక్కడికి రాగానే ఫ్రాన్స్ మంత్రుల్లో ఒకరయిన లూయిజాక్వీ ఆయనకు స్వాగతం చెప్పారు.

ఫ్రాన్స్ వైమానికదళం భారత ఫ్రాన్స్‌జాతీయగీతాలనుఆలాపించారు. ఆ తరువాత నెహ్రూ విమానాశ్రయంలో సైనిక వందనం స్వీకరించి అక్కడ గుమిగూడిన 50 మంది భారతీయులతో కొంతసేపుసంభాషించారు.

ఒక భారతీయబాలిక తన మెడలో వేయడానికి తీసుకొనివచ్చిన పూలదండను స్వీకరించినెహ్రూ విమానాశ్రయంలో ఇటీవలనిర్మించబడిన విశ్రాంతి భవనంలో జాక్వేతో సంభాషిస్తూ కొంతసేపు గడిపారు.

రాష్ట్ర మున్సిపల్ కార్మికుల సమ్మె వాయిదా
అపరిష్కృత విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు 10 తేదీన సభలు, ప్రదర్శనలు జరపాలని సమ్మె కమిటీ విజ్ఞప్తి

విజయవాడ, మే 8

ఆంధ్ర మున్సిపల్ అండ్ లోకల్ బోర్డ్సు ఎంప్లాయీస్ యూనియన్ సమ్మె కార్యాచరణ కమిటీ నిన్న రాత్రి విజయవాడలో సమావేశమైంది. యూనియన్ అధ్యక్షులు శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లుగారు తిరుపతిలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారితో జరిపిన సంభాషణల ఫలితాలను ఈ కమిటీ చర్చించింది.

మంత్రిగారు 1-10-59 నుండి కొత్త జీతాలు, అలవెన్సులు అందరికీ అమలు జరుగుతాయని యిచ్చిన హామీ దృష్ట్యా కార్యాచరణ కమిటీ యీ దిగువ నిర్ణయాలు చేసింది.

"రాష్ట్ర యూనియన్ ఆదేశాను సారం మారిన జీతాలు అమలు జరిపించుకోడానికి కార్మికులు జీతాల నిరాకరణ ఉద్యమం, విశాఖపట్నం మొదలగుచోట్ల సమ్మెలు, యితరత్రా సాగించిన తీవ్ర ఆందోళన కార్మికుల ఐక్యతను చాటాయి. ఈ సందర్భంలో కార్మికులుచూపిన ఐక్యతా కృషికి యీ కమిటీ అభినందిస్తున్నది.

"యూనియన్ అధ్యక్షులు శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లుగారు జరిపిన సంభాషణ భారఫలితంగా మంత్రిగారు ప్రస్తుత జీతాలు భత్యాలు, 1-10-59 నుండి అమలుజరిపించేదానికి హామీ యిచ్చడంతో జీతాల సమస్య కొంతవరకు పరిష్కారమైందని కమిటీ భావిస్తోంది. ఇప్పటికైనా యీసమస్యను ప్రభుత్వం స్పష్టం చేసినందుకు తన హర్షాన్ని వెలిబుచ్చుతున్నది.

"కాని కార్మికుల చిరకాలవాంఛయైన కనీసవేతనం (యింక్రిమెంట్లతో) నిర్ణయించడంలోగాని, 'పర్కుఛార్జ్డ్' పనివారి జీతభత్యాల విషయంలోగాని యింకాతదితరవిషయాలు యిదమిద్ధంగా ప్రభుత్వం తేల్చలేదు. ఈ సమస్యలు అపరిష్కృతంగా నిల్చిపోయాయి. వాటినికూడా త్వరలో యితేవిధంగా పరిష్కరిస్తారని విశ్వసిస్తున్నాము.

అయితే కమిటీ రెండవభాగంలో నిర్ణయించిన జీతంప్రకారంమున్సిపాలిటీలలో రు 20 ఱు, పంచాయితీబోర్డులలో రు 16/- ల చొప్పున 1-10-59 నుండి అమలు జరుగుతుంది. ఇంక్రిమెంటులు లేకుండా ఫిక్సెడ్ వేతనాన్ని నిర్ణయించడంవల్ల కార్మికులకు చాలా అన్యాయం జరిగింది. అందుచే కనీసం సేకమిటీ మొదటిభాగంలో 4వ తరగతి కార్మికునికి అంగీకరించిన రు 26-1-40 జీతపు స్కేలును అమలు జరిపేవరకూ కార్మికుల ప్రధానసమస్య పరిష్కరించబడలేదని యీ కమిటీ

(మిగతా 2 వ పేజీలో)

గోల్డెన్స్
బైక్రోమేట్లు
సోడియమ్ బైక్రోమేట్ (98/99%)
పొటాషియమ్ బైక్రోమేట్ (98/99%)
గ్లౌబర్స్ సాల్టు
కాల్‌సిన్డ్ (99.5%)
తయారు చేయువారు:
గోల్డెన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
స్థాపితము 1941.
బొంబాయి హౌస్,
ఎలి పార్క్, బొంబాయి 57.
టెలిగ్రామ్ "జి-పోర్ట్స్" బొంబాయి, ఎలి పార్క్
టెలిఫోన్ 86032
భారత దేశంలో గొప్ప బైక్రోమేట్స్‌నిర్మాతలు
G. C. 101 Green A 1 14

శార్వరినామ సంవత్సర
వైశాఖశుద్ధత్రయోదశి వ 2-43
చిత్త రా. 11-58

విశాలాంధ్ర

సోమవారం 9-5-1960

అమెరికన్ తంత్రం

దురుద్దేశంతో సోవియట్ గగనహద్దుల్ని ఉల్లంఘించి వచ్చిన అమెరికన్ విమానాన్ని తాము నేల కూల్చామని మొన్న అయిదవతేదీన సుప్రీం సోవియట్‌లో ప్రధాని కృశ్చేవ్ చేసిన ప్రసంగంపై అమెరికాలో రకరకాలైన ఊహాగానాలు బయలుదేరాయి.

'అభశుభం తెలియని అమెరికన్ విమానమొకటి వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తుండగా దాన్ని కాల్చివేయటం కయ్యానికి కాలుదువ్వుతున్న రాక్షసకృత్య' మన్నారు కొంతమంది.

'కృశ్చేవ్ ప్రసంగం మొరటుగాను, కలహప్రియంగాను, జఖిపింపుగాను, అనాగరికంగానూ ఉంద'న్నారు ఇంకొంతమంది.

'అమెరికా అధ్యక్షుడు శిఖరాగ్ర సమావేశాన్ని, సోవియట్ పర్యటనాన్నీ మానుకోవాలన్నారు మరికొంతమంది.

కృశ్చేవ్‌కు శిఖరాగ్ర సమావేశంపై విశ్వాసం సడలి దాన్ని చెడగొట్టడానికే ఇలా మాట్లాడాడనీ, విదేశ వ్యవహారాలకు సంబంధించి ఇంకొంచెం గట్టిగా ఉండమని తన దేశంలో ఒత్తిడి రావడం వల్ల స్లోగన్ ఫిరాయించాడనీ - 'దుడ్డువాళ్లు ఏమన్నా' కథలాగా ఎవరికి తోచినట్టు వారు భాష్యం మొదలుపెట్టారు.

వాతావరణ పరిశీలనార్థం తమ విమాన మొకటి టర్కీలో తిరుగుతుండగా, ప్రాణవాయువు సప్లయిచేసే పరికరం చెడిపోయి వైమానికునికి స్పృహ తప్పడంతో, అది ఎక్కడికో ఎగిరిపోయిందనీ, బహుశా దాన్నే రష్యన్లు కూల్చి ఉంటారనీ అమెరికన్ జాతీయ వైజ్ఞానిక అంతరిక్ష సంస్థవారొక ప్రకటన చేశారు.

ప్రపంచం కళ్ళుకప్పటానికి అమెరికా ఎటువంటి అబద్ధాలు ప్రచారం చేస్తున్నదో దుజువు పరుస్తూ మళ్లీ తేదీన సుప్రీం సోవియట్‌లో ప్రధాని కృశ్చేవ్ ఇచ్చిన జవాబు శాంతికాముకులందరూ గమనించదగినది.

క్రిందటినెల తొమ్మిదో తేదీన కూడా అమెరికన్ విమాన మొకటి ఇలాగే సోవియట్ గగనహద్దుల్ని అతిక్రమించింది. అయితే అప్పుడది తప్పించుకుపోవటంతో, సోవియట్ అనుమతి తెలిసినా, అంతా ఉత్తర అమెరికా బుకాయించింది.

ఈసారి పట్టుకొని కూల్చివేశారు. దాంతో అమెరికన్ సైనికాధికారుల ఆశలే కూలిపోయాయి. ఆ వైమానికుడు చనిపోయాడనుకొని మళ్ళీ కాకమ్మకథ లల్లడం మొదలెట్టారు. అతను సజీవుడుగా పట్టుబడటంతో ఆ బండారం కూడా బయటపడింది.

తాను నాలుగేళ్ళనుంచీ వేగులవాడుగా ఉంటున్నాననీ, టర్కీనుంచి బయలుదేరి పాకిస్తాన్ లో మూడురోజులుండి సోవియట్ కజకిస్తాన్ మీదుగా సైబీరియా చేరుకున్నాననీ, అక్కడనుంచి నార్వే వెళ్ళాలనుకున్నాననీ అతను తెలియజేశాడు. సైనిక, పారిశ్రామిక రహస్యాలు సేకరించడంకోసం అమెరికన్ సైన్యాధికారులిచ్చిన ఉత్తరువుమీదే తాను బయలుదేరానన్నాడు.

పొరబాటున ఎక్కడన్నా దిగితే లంచాలివడ్డం కోసమని అతనికి సోవియట్ రూబుళ్లూ, ఫ్రెంచి బంగారు ఫ్రాంకులూ, పశ్చిమ జర్మనీ మార్కులూ బంగారుగడియారాలు, బంగారు కంకణాలు, ఆడవాళ్లు పెట్టుకునే ఉంగరాలూ అనేక మిచ్చారు. పట్టుబడితే ఆత్మహత్య చేసుకోమని, గుచ్చుకోగానే ప్రాణంపోయే విషపునూది ఒకటిచ్చారు. ఎక్కడెక్కడ ఫొటోలు తీయాలో మ్యాపులో గుర్తుపెట్టిఉంచారు. అలా తీసిన ఫొటోలు ఎన్నో అతనివద్ద దొరికాయి.

ఇంత లావూ పేరూ వేరుకొని సోవియట్ గగనహద్దుల్లో 1250 మైళ్లు చొచ్చుకువస్తే ప్రాణవాయువు సప్లయి కాక వైమానికుడికి స్పృహా తప్పి, స్వయంచోదకంగా విమానం ఎగిరి పోయిందంటే ఎవరైనా నమ్మగలరా?

అబద్ధాలాడి కొంతకాలం అందరినీ మోసం చేయవచ్చు. కొందరిని ఎల్లకాలమూ మోసగించవచ్చు. కాని ఎల్లకాలం అందరినీ మోసం చేయడం అసంభవం.

నిన్నటిదాకా సోవియట్ ప్రభుత్వం దుర్మార్గానికి ఒడిగట్టిందని బాకాలూదిన అమెరికా, సోవియట్ ప్రధాని కృశ్చేవ్ రుజువులు చూపించేసరికి గుక్క తిప్పుకోలేక ఉక్కిరిబిక్కిరౌతోంది.

ఇనపతెర వెనకాల ఏమి జరుగుతుందో తెలుసుకోడానికి వేగులవనికోసం 'బహుశా'తమ విమానం వెళ్ళేఉంటుందనీ, అది అందరూ చేసేపనేననీ ఇప్పుడు అమెరికన్ ప్రభుత్వశాఖ సమర్థించుకో జూస్తోంది. అయితే అధికార పూర్వకంగా ఏమీ ఆజ్ఞ ఇవ్వలేదంటోంది.

అట్టి ఆజ్ఞలు లేకపోతే అందులో భాగస్వాములైన అధికారులనందరినీ బర్తరఫ్ చేస్తారా అని అమెరికా అధ్యక్షుని మాజీ సలహాదారు హెరాల్డు స్టాసెన్ చక్కనిప్రశ్న వేశారు.

ఈనెల 16 వ తేదీన శిఖరాగ్ర సమావేశం జరగబోతోంది. కేవలం దాన్ని చెడగొట్టడానికే అమెరికన్ యుద్ధోన్మాదులు ఈవన్నాగం పన్ని ఉంటారని లోకం అనుమానిస్తోంది.

ఈ ఒక్కటీకాదు; శాంతికి భంగకరమైన ఇలాంటి అక్రమ ఘటనలు ఇంకా అనేకం జరుగుతున్నాయి. 1950లో ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైననాటి నుంచీ అమెరికా విమానాలు ఇప్పటికి 15 సార్లు సోవియట్ గగనహద్దుల్ని ఉల్లంఘించాయి. ఎక్కడైనాగాని విదేశాల్లో అమెరికా 250 సైనిక స్థావరాలను ఏర్పరిచింది. 70 కి పైగా దేశాల్లో పదిలక్షలమంది అమెరికన్ సైనికులను అట్టిపెట్టింది. ఈఏటి బడ్జెటులో 60 శాతం, అంటే దాదాపు 23 వేల కోట్ల రూపాయలను ఆయుధోత్పత్తికీ, యుద్ధ సన్నాహాలకూ కేటాయించింది.

ఇవన్నీ చూస్తుంటే తమ కసాయికత్తిని కిందపెట్టి బుద్ధావతారం ఎత్తుతున్నట్టు ఐసెన్‌హోవరు చేసే 'శాంతి' ప్రచారమంతా ప్రపంచప్రజల్ని మభ్యపెట్టడం కోసమేననిపిస్తోంది.

లేకపోతే నిరాయుధీకరణ కోసం ఒకపక్క శిఖరాగ్ర సమావేశాలకు సన్నద్ధవడుతూ ఇంకోపక్క యీఅతిక్రమణలూ, వేగులచర్యలూ దేనికి?

'పుట్టుకతోనే పుట్టినబుద్ధి పుడకలతోగాని పోదన్నట్టు యుద్ధాలకు పుట్టినిల్లయిన సామ్రాజ్యవాదం నమసి పోనంతకాలం యుద్ధమన సత్యం తొలుస్తూనే వుంటుంది.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానంతరం పరిస్థితులు మారిపోవటంతో అమెరికా, సమయంకోసం పొంచిచూస్తూ చిలకపలె 'శాంతి' పలుకులు వల్లిస్తున్నదితప్పితే, చిత్తశుద్ధితో మాత్రం కాదు.

రెండోయుద్ధం తర్వాత సోషలిస్టు శిబిరం బలపడింది. అనేక దేశాలు స్వతంత్రం పొందాయి. సాత సామ్రాజ్యవాద వ్యవస్థ తిరిలావస్థలో పడింది. సోషలిస్టు ప్రపంచం పెట్టుబడిదారీ ప్రపంచాన్ని అధిగమిస్తుండటంతో ఒకపక్క సామ్రాజ్యవాదులమధ్య ముడిపదార్థాలకూ, మార్కెట్లకూ పోటీ ముమ్మరమై, ఇంకోపక్క పలసదేశాలతో కూడా పోరాటం ఉధృతమయింది. దీంతో క్లిష్టపరిస్థితి ఏర్పడి, పైకి 'శాంతి' సూత్రం వల్లిస్తున్నా లోలోన సామ్రాజ్యవాదులు కుట్రలూ, యుద్ధ సన్నాహాలూ యథాతథరగా సాగుతూనే ఉన్నాయి.

శాంతి రాముకులం తామెలుకువగా ఉండి ఈ యుద్ధ సన్నాహాలనూ, సైనిక స్థావరాలనూ, అతిక్రమణలనూ, కుట్రలనూ ఓడిస్తేనే శిఖరాగ్రసమావేశంవంటివి జయప్రదమవటం, నిరాయుధీకరణ సాధ్యమవటం, ప్రపంచంలో ఉద్రిక్తత సడలటం సంభవం.

బ్రాట్స్కీని చంపిన మోర్నార్డ్ విడుదల

హవానా, (క్యూబా) మే 7

లియోన్‌ట్రాట్స్కీని చంపిన జాక్సన్ మోర్నార్డ్ నిన్ననే మెక్సికోలో జైలునుండి విడుదలైనాడు. నేటి యిక్కడికి వచ్చాడు. అతర్వాత ఇతని అతిథి తెలియడంలేదని అధికారులు చెప్పుతున్నారు.

గతరాత్రి హవానా విమాన కేంద్ర అధికారి పత్రికలవారితో మాట్లాడుతూ మోర్నార్డ్ జకోస్లావేకియా పాస్‌పోర్టుతో హవానా వచ్చాడని, జాక్సన్ వాన్ డ్రంగ్రేవ్ అన్న పేరుతో తిరుగుతున్నాడని చెప్పాడు. అయితే ప్రస్తుతం అతని జస ఎక్కడో తనకు తెలియదన్నాడు.

డ్రెంగ్రేవ్ పేరుతో వున్నవారెవరూ తమ హోటళ్ళలో లేరని హవానాలోని పెద్ద హోటళ్ళ యజమానులు ప్రకటించారు.

1944 మే16వ తేదీన మోర్నార్డ్‌కు 20 సంవత్సరాల జైలుశిక్ష విధించారు.

సమ్మె వాయిదా

(1 వ పేజీ తరువాయి)

భావిస్తున్నది. అలాగే రోడ్, పార్కు, ఎవెన్యూకూలీలు మొదలైన 'వర్క్ ఛార్జ్డ్' పనివారి జీతభత్యాల విషయం తేల్చనంతవరకు కార్మికులలో అసంతృప్తి ప్రబలంగా వుంటుందని హెచ్చరిస్తున్నది.

అయినప్పటికీ వీటన్నిటినీ కమిటీ భిన్నంగా ఆలోచించి, సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నది.

అంగువలన రాష్ట్రంలో ఉన్న బ్రాంచి సంఘాలు, కార్మికులు ఈ ప్రకటనను ఆధారంచేసుకొని 10-5-60 తేదీన సమ్మెకుతలపడకుండా వుండాలని ఆదేశిస్తున్నది. అయితే అదేరోజున సమ్మెకు బదులుగా ప్రదర్శనలు బహిరంగసభలు జరిపి అపరిష్కృతమైన సమస్యలను (మే 26-1-40 స్కేలు నిర్ణయించడం, వర్క్‌ఛార్జ్డ్‌వారికి జీతభత్యాలు 1-10-50 నుండి అమలు జరపడం) వెంటనే ప్రభుత్వం కదిలి పరిష్కరించాలని కోరుతూ తీర్మానాలుచేసి పంపించాలని కోరుతోంది."

"కింగ్ కోఠి" సోదా

హైద్రాబాద్ సీనియర్ పోలీసు ఉద్యోగులచే

హైద్రాబాద్, మే 7

నైజాం అనేకమంది స్త్రీ పురుషులను బానిసలుగా నిర్బంధించారన్న ఆరోపణను విచారించే నిమిత్తం నేడు హైద్రాబాద్ నగర మేజిస్ట్రేట్ ఉత్తర్వుల ప్రకారం నగర పోలీసుశాఖకు చెందిన ఇద్దరు సీనియర్ ఉద్యోగులు నిజాం వుండే "కింగ్ కోఠి"ని సోదా చేశారు.

పోలీసు ఉద్యోగులు శ్రీయుతులు రామచంద్రారెడ్డి, హనుమంతరాయుడు కింగ్ కోఠీలోని నివాసులను కల్సుకొని సంభాషించారు. వీరు దాదాపు 11½ గంటలసేపు సంభాషించారని తెలుస్తోంది. ఉద్యోగులు నిజాంతోకూడా 15 నిమిషాలపాటు చర్చించారని తెలుస్తోంది.

పక్షంరోజులక్రిందటి పోలీసు ఉద్యోగులు నివేదిక తయారుచేసి మేజిస్ట్రేటుకు అందించగలరని భావించబడుతోంది.

"కింగ్ కోఠి"లో నిజాం క్రింద 300 మంది స్త్రీ పురుషులు అనేకమంది పిల్లలూ బానిసలుగా నిర్బంధించబడి వున్నారని 1954 లోనే నగర చీఫ్ మేజిస్ట్రేట్‌కు సమాచారం అందిస్తబడ్డ విషయం పాఠకులకు విదితమే.

పాకిస్తాన్‌లో తప్పుడు ప్రచారం

భారత హైకమిషనర్ ఖండన

కరాచీ, మే 7

భారత, పాకిస్తాన్ దేశాలు కుదుర్చుకొన్న పరిమితమైన నెల్లింపుల ఒడంబడికను భారతదేశం పాటించడంలేదని పాకిస్తాన్ పత్రికలలో పడుతున్న వార్తలు ప్రచారంకోసం, తప్పుడు త్రోవలు తొక్కించడానికోసం మాత్రమే ప్రకటితమవుతున్నాయని నేడిక్కడ భారత హైకమిషనర్ కార్యాలయం ప్రకటించింది.

పాకిస్తాన్‌కు ఎంతో అవసరమైన సిమెంటు, ఉక్కుసరఫరా చేయడానికి భారతదేశం నిరాకరిస్తోందని పాక్ పత్రికలు వ్రాశాయి.

భారత హైకమిషనర్ కార్యాలయం విడుదలచేసిన ప్రకటనలో ఇలా వుంది:

"ఉభయదేశాలమధ్య కుదిరిన ఒడంబడిక 12 మాసాలకు, అంటే 1961 మార్చి 20 వ తేదీ నాటికి సంబంధించింది. ఇంకా యీ ఒడంబడిక కుదిరి ఆరువారాలు మాత్రమే గడిచినంతలోనే దానికి కట్టుబడివుండలేదనే నిరాధారమైన నిందారోపణలకు పూనుకోవడం విచారకరం. అసలు ఆ ఒప్పందంలో వాయిదాల ప్రకారం సరఫరా చేయాలనే విషయమే లేదు.

"పాకిస్తాన్‌కు ఇండియా ఉక్కుదిమ్ములు సప్లయి చేయడానికి ఏనాడూ నిరాకరించలేదు. పాకిస్తాన్ అడిగిన 25 లక్షల రూపాయల విలువగల దుక్కు ఇనుము ఎప్పుడు అడిగితే అప్పుడే సప్లయి చేయగల స్థితిలో ఇండియా వుంది. ఇక రూ. 75 లక్షల విలువగల ఉక్కు దిమ్ముల విషయానికొస్తే 1961 మార్చి 20 లోపల మాత్రమే సప్లయి చేయగలం" అని, ఆ ప్రకటన తెలుపుతోంది.

పాకిస్తాన్ పత్రికలు ప్రచారం చేస్తున్నట్లు భారతదేశానికి పాకిస్తాన్ జనపనార, పత్తి అత్యవసరమన్న మాట కూడా నిజంకాదని ఆ ప్రకటనలో వుంది.

బందిపోటు దొంగలు

శ్రీ సంపూర్ణానంద్ చర్యపై శ్రీ మహావీరత్యాగి విమర్శ

న్యూఢిల్లీ, మే 7

అరెస్టు వారంట్లున్న బందిపోటు దొంగలు ఆచార్య వినోబాభావేను కలుసుకునే నిమిత్తం ఆ వారంట్లను సస్పెండు చేయడానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి నిర్ణయించడం అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగ పర్చడమే కాగలదని కాంగ్రెసు పార్లమెంటుసభ్యుడు శ్రీ మహావీరత్యాగి నేడొక ప్రకటనలో విమర్శించారు.

శ్రీ త్యాగి ఇంకా యిలా అన్నారు:

"భూనీలు, దొంగతనాలు, దోపిడీలలో పాత్రవున్నదన్నవారిపై న్యాయస్థానం భాధ్యతనుకొని విధించిన అరెస్టు వారంట్లను సస్పెండ్ చేసే అధికారం ముఖ్యమంత్రికి వుందా లేక హోంశాఖకు వుందా అని నిర్ణయించేది న్యాయశాఖవారే"

ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్ పార్టీ సభలలో దుర్నీతికి దారితీస్తుందనీ, భవిష్యత్తులో ఈ పద్ధతి విపత్కర పరిణామ మవుతుందని శ్రీ త్యాగి హెచ్చరించారు.

పార్లమెంటు జిల్లా చిత్రూరులో సమకాల పంచదార ఫ్యాక్టరీ ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం లైసెన్సు ఇచ్చినట్లు కేంద్ర ఆహార ఉపమంత్రి శ్రీ ధాబర్ తెల్లడించారు.

శ్రీ మాలీతో హాఫ్ మన్ మంతనాలు

న్యూఢిల్లీ, మే 7

ప్రస్తుతం భారతదేశంలోవున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధివర్గ నాయకులు మైఖేల్ హాఫ్ మన్, పీటర్ కెట్లు నేటి ఉదయం కేంద్రవిద్యాశాఖమంత్రి డాక్టర్ శ్రీమాలిని కలుసుకుని ఆయనతో గంటకుపైగా చర్చించారు.

ప్రపంచబ్యాంకు ప్రతినిధివర్గంవారు భారత విద్యావిధాన కాలపట్ల చాల శ్రద్ధాసక్తులు కనబరిచారు. దేశంలోని ప్రధాన విద్యాసమస్యలనుగూర్చి వారు విచారించారు. దానిపై శ్రీమాలి దేశంలో స్వాతంత్ర్యంవచ్చిన అనంతరం సాధించిన విద్యాభివృద్ధినిగూర్చి ప్రతినిధి వర్గానికి వివరించి చెప్పారు.

శ్రీ దాతార్ యింటి ముందు ప్రదర్శనం

న్యూఢిల్లీ, మే 7

పునరావాసశాఖ గాకతదితర ప్రభుత్వ కార్యాలయాలలో ఖాళీఅన్న మరో ప్రత్యామ్నాయ పద్ధతులను తమకు చూపించవలసిందిగా కోరుతూ పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఉద్యోగులతో సహా కేంద్రపునరావాస శాఖకుచెందిన 500 మందికి పైగా శాశ్వతోద్యోగులు నేడిక్కడ కేంద్ర డిప్యూటీ హోంమంత్రి శ్రీ దాతార్ యింటి ముందు ప్రదర్శన జరిపారు.

పునరావాస శాఖలో ఇప్పటికివున్న నిబ్బందే ఎక్కువైపోయిందనీ; ఈ అదనపు నిబ్బందికి పేరే పుర్యోగాలుచూడవలసిందిగా పునరావాస, ఉద్యోగ కల్పనా డైరెక్టరేటు జనరల్ ఆఫీసుకు ఒకలిస్టు తయారుచేసి పంపామనీ పునరావాస శాఖ వివిధ కార్యాలయాలకు చెందిన శాశ్వతోద్యోగుల సంఘ కార్యదర్శి నేడు తెలిపారు.

ఈ విషయమై చర్చించే నిమిత్తం తనను సోమవారంనాడు కలుసుకోవలసిందిగా శ్రీ దాతార్ ఉద్యోగుల ప్రతినిధులతో చెప్పారు.

మణిపూర్ కమ్యూనిస్టు నాయకుని అరెస్టు

ఇంఫాల్, మే 7

మణిపూర్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ తోక్‌హోం వీరాసింగ్‌ను యిక్కడికి మూడుమైళ్ళ దూరంలో వున్న తోప్ గ్రామంలో నేటిఉదయం అరెస్టుచేశారు.

మణిపూర్‌లో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని పునర్నిర్మించాలని కోరే సమితిలో శ్రీ సింగ్ సభ్యుడుగా ఉన్నారు.

144 వ సెక్షన్‌ను ధిక్కరించి ఇంఫాల్‌లోని సచివాలయంవద్ద ప్రదర్శనలు జరిపినందుకు అరుగురు ప్రజా సోషలిస్టు కార్యకర్తలను నేడు అరెస్టు చేశారు. మణిపూర్‌లో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించాలని ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

'బ్లిట్జ్' సంపాదకునిపై డాక్టరు విజయా కేసు

కాశీ, మే 7

"బ్లిట్జ్" పత్రికలో స్వోట్సన్ వ్యాఖ్యాత శ్రీ తిల్వార్ ఖాన్, సంపాదకుడు శ్రీ కరంజియా 1959 డిసెంబర్ 26వ తేదీ సంచికలో ప్రకటించినవ్యాసం తెనపరుచువు ప్రతిష్టలకు భంగంకలిగిస్తుందని విజయనగరంమహారాజకుమార్ డాక్టరు విజయా కాశీ జ్యుడిషియల్ కోర్టులో కేసు దాఖలు చేశారు. దీనిపై ప్రతివాదులు కోర్టు ఎదుట హాజరు కావాలని జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ సమన్ జారీచేశారు.

సోషలిస్టు సహాయ నిరాకరణోద్యమం

భోపాల్, మే 7

మధ్యప్రదేశ్ సోషలిస్టు పార్టీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో ఇంతవరకు యాభైమంది అరెస్టు అయినారు.

నాగపూర్‌లో కర్ఫ్యూ పొడిగింపు

నాగపూర్, మే 7

నాగపూర్‌లో నేటిరాత్రి ఒంటి గంటనుండి మరో 24 గంటలపాటు కర్ఫ్యూ పొడిగించబడింది.

నాగ్ - విదర్భ ఆందోళన సమితి నాయకుడు శ్రీ బాబూరావ్ హార్కర్‌తోబాటు అయిదుగురిని నేడు పోలీసులు అరెస్టుచేశారు.

ప్రాగా ఫ్యాక్టరీలో విషమ పరిస్థితి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం కల్పించుకోవాలని కార్మిక నాయకుని విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, మే 7

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ మేనేజిమెంటు వైఖరిని విమర్శిస్తూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు గారు ఈక్రింది ప్రకటన చేస్తున్నారు:

"ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీ ఆస్థాయ ఆసియాలో యంత్రపనిముట్లు, సున్నితమైన పరికరాలను తయారుచేసే ఫ్యాక్టరీ. ఇది భారత ప్రభుత్వ ఆధీనంలోనేవుంది. ఈ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులలో 90 శాతం కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్మిక సంఘంతో సవ్యంగా వ్యవహరించడం మేనేజిమెంటుకు చేతకాకపోతోంది. ఫ్యాక్టరీలో వస్తున్న యిబ్బందులకు, లక్షలాది రూపాయల విలువగల జాతీయోత్పత్తి పడిపోవడానికి మేనేజిమెంటువారిదే పూర్తి బాధ్యత.

"అసంఖ్యాక కార్మికుల విశ్వాసం మూటగొన్న కార్మిక సంఘాన్ని వదలి పోలీసుసంఘమైన హిందుస్థాన్ రక్షణ సంఘాన్ని గుర్తించడం, నిరాధారమైన ఆరోపణలను ఆధారం చేసుకుని ఆర్డరైజింగ్ కార్యదర్శిని సస్పెండ్ చేయడం, ఆ ఆరోపణలు శుద్ధ అబద్ధమని విచారణవల్ల రుజువయినా అతనిని తిరిగి పనిలోకి తీసుకోక పోవడం వర్క్స్ మేనేజర్, తదితర ఉద్యోగులు దురాభిమానపడడం వగైరా ఉద్రేకపరచే చర్యలను మేనేజిమెంటు అనుసరించింది.

"నీటన్నింటికి మించి వివాద పరిష్కారానికి కార్మికమంత్రి త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటుచేస్తే ఫ్యాక్టరీ కార్యదర్శి మేనేజిమెంటు అంగీకారంలో పాల్గొనకపోవడం మరీ గమనించదగ్గ విషయం.

"కార్మికులు పింపా చర్యలకు పూనుకున్నారని ఒక నెపం మేనేజిమెంటు భావించి యున్నట్లయితే, పారిశ్రామిక వివాదాల చట్ట నిబంధనలను ఉపయోగించుకొని పూడ్చివేయండి; లేదా లాకౌట్ జరపకుండా ఫ్యాక్టరీ ఉత్తర్వులనన్నా పాటించి వుండాల్సింది.

"నేడు మేనేజిమెంటుప్రతిష్ఠకోసం ముసుగులో పెనుగులాడుతుంది. మరో వైపున కార్మికులు సామరస్య పూర్వకమైన పరిష్కారం కోసం సిద్ధంగా వున్నారు.

"కనుక ప్రస్తుత పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధగా పరిశీలించాలి. ఇంతకూ ఈ ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలో వున్నదన్న సంగతి మరువరాదు. ఇటువంటి బాధ్యతా రహితమైన లాకౌట్లద్వారా లక్షలాది రూపాయల జాతీయ సంపద వృథా పోవడానికి ప్రజలు అంగీకరించరు.

"ఇంక సెంతమాత్రం ఆలస్యం లేకుండా మేనేజిమెంటు లాకౌటును ఉపసంహరించుకోనేట్లు ప్రభుత్వం ద్వారా బిల్లు తేవడానికి రాష్ట్రంలో ప్రజాతంత్ర శక్తులంతా పూనుకోవాలి."

పాత ఢిల్లీలో అగ్ని ప్రమాదం

ఇద్దరు పిల్లల దుర్మరణం

న్యూఢిల్లీ, మే 7

పాత ఢిల్లీలోని మోరీగేట్ ప్రాంతంలో గతరాత్రి సంభవించిన ఒక అగ్నిప్రమాదంలో నాలుగేండ్లు, రెండేండ్లు వయస్సు గలిగిన ఇద్దరు పిల్లలు చనిపోయారు. మరో యిద్దరికి ప్రమాదకర గాయాలు తగిలాయి.

మంటలు అర్పడానికి ఢిల్లీ ఫైర్ సర్వీసుకు చెందినవారూ, ఉత్తర రైల్వే ఫైర్ సర్వీసువారూ మొత్తం 100 మంది కృషిచేశారు.

మారి గేటు ప్రాంతంలో మొత్తం 100 పాకలు, అనేక బండ్లు దగ్ధమైనాయి. వందలాదిమంది నిరాశ్రయులైనారు.

అమెరికా ఒప్పుకోలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాకృచ్చిను జేశాలమధ్య ఏర్పడిన ఉద్రిక్త వాతావరణాన్ని దౌత్య మార్గాల ద్వారా సడలింపజేయడానికి జరిగే కృషిని విధ్వంసం మొనర్చడానికే అమెరికా సైనిక నాయకులు ప్రయత్నిస్తున్నారని ప్రధాని కృశ్చేవ్ చేస్తున్న వాదనకు బలం చేకూరుతున్నదనిగూడ ఇక్కడి పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

స్టాసెన్ ప్రకటన

అధ్యక్షుడు ఐసెన్‌హోవరుకు పూర్వం నిరాయుధీకరణ సమస్యపై సలహాదారుగా పనిచేసిన హెరాల్డ్ స్టాసెన్ నేడొక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ రాబోయే శిఖరాగ్ర సమావేశాన్ని తల్లక్రిందులు చేయాలనే ఉద్దేశంతో "మన సైనికాధికారులలో ఎవరో ఒకరు కావాలనే యీ విమానాన్ని రష్యామీదికి పంపివుండాలి" అని అన్నారు.

"ఈ సంగతి ఐసెన్‌హోవరుకు తెలుసునని గాని, లేక దానిని ఆమోదించాడని గాని నేను నమ్మను. నిజంగా నేటికంగతి ఆయనకు తెలిసి వుండకపోతే దీనికి బాధ్యులైన అధికారులను- వారెంత ఉన్నత పదవులలో వున్నప్పటికి, సైన్యాధిపత్యంనుంచి తొలగించి వేయాలి" అన్నారు.

ఇప్పుడు రష్యా చేతుల్లో చిక్కుకున్న ఆ అమెరికన్ వైమానికునితో కలిసి సంభాషించడానికి అనుమతి కోరాలని కొందరు అమెరికా నాయకులు భావిస్తున్నారు. ఈ విషయమై విదేశాంగశాఖ ప్రతినిధి లింకన్ వైట్‌ను అడుగగా అలా కోరడం సహజమేనని అన్నారు.

కరాచీ వ్యాఖ్య

కరాచీ, మే 7

రష్యా భూభాగంమీద ఎగురుతూండగా నేల కూల్చివేయబడిన అమెరికా విమానం టర్కీ, ఇరాన్, పాకిస్తాన్‌లలో ఒకదానిపై స్థావరం ఏర్పరచుకొని వుండాలని ప్రధాని కృశ్చేవ్ చెప్పిన మాట నిరాధారమని పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

"పాకిస్తాన్‌లో విదేశ స్థావరాలున్నాయని అనుకోవడం సోవియట్ నాయకులకొక మానసిక నిరాధారణగా ఏర్పడిపోయినట్లుంది. అనేక సార్లు అలాంటి స్థావరాలేమీలేవని వారికి చెప్పాంకూడా" అన్నారు.

పాకిస్తాన్‌కు సభ్యత్వంగల మధ్యాసియాకూటమి ("సెంటో") స్వీయ రక్షణకోసమే ఏర్పడినదనీ, దానికి దురాక్రమణోద్దేశాలు ఏవీ లేవనీ చెప్పారు.

రాయిటర్ విలేఖరి ఇలా తెలుపుతున్నాడు:

రష్యామీదకు ఎగిరివచ్చేముందు పెషావరులో ఆ అమెరికా విమానం ఆగిందని కృశ్చేవ్ చేసిన ప్రకటనమీద కరాచీలో అధికారరీత్యా ఇంతవరకు ఎలాంటి వ్యాఖ్యా వెలువడలేదు. కాని పెషావరునుంచి ఒక అమెరికా విమానం ఎగిరిపోయినట్లు తమకేమీ తెలియదని రావల్పిండిలోని అధికారు లంటున్నారు.

మాస్కోలో వ్యాఖ్యలు

మాస్కో, మే 7

సోవియట్ భూమిపై అమెరికా విమానాన్ని నేలకూల్చిన విషయాన్ని గురించి ప్రధాని కృశ్చేవ్ చేసినప్రకటన పట్ల శిఖరాగ్ర సమావేశానికేమీ నష్టం జరగదని ఇక్కడి పశ్చిమదేశాల పరిశీలకులు, దౌత్య ప్రతినిధులు అభిప్రాయ పడుతున్నారు.

ప్రధాని కృశ్చేవ్ యీవిషయాన్ని సుప్రీం సోవియట్‌లో వివరించేటప్పుడు అధ్యక్షుడు ఐసెన్‌హోవరుకు యీ విషయం తెలిసి వుండక పోవచ్చునని చెప్పడాన్ని ఈ పరిశీలకులు ఒకముఖ్యమైన అంశంగా పరిగణిస్తున్నారు.

అయితే అమెరికా సైనికాధ్యక్షుడు ముఖ్యస్థానమైన "పెంటాగన్" తదితర ప్రత్యేక సైనిక శాఖలలోని అధికారులకు శాంతంగా యుద్ధమే హామీ అసక్తి నిస్తున్నదని ప్రధాని కృశ్చేవ్ నొక్కి చెప్పారు.

"ఎవరెవరు"

తెలుగురచయితలను పరిచయం చేస్తూ యింగ్లీషు గ్రంథం

హైద్రాబాద్, మే 8

ఇక్కడ జరుగుతున్న అఖిలభారత తెలుగు రచయితల మహాసభ సందర్భంలో నవ్యసాహితీ సమితి వారు ప్రచురించిన "ఎవరెవరు" అన్న తెలుగు రచయితల పరిచయగ్రంథాన్ని (ఇంగ్లీషు ప్రతిని) ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు నేడు ఆవిష్కరించారు.

ఈ గ్రంథ ప్రచురణలో ప్రధాన బాధ్యత వహించినవారిలో శ్రీ సంజీవయ్య ఒకరు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ యిలా అన్నారు: "తెలుగు రచయితలను పరిచయం చేస్తూ "ఎవరెవరు" అన్న గ్రంథాన్ని ప్రచురించడం ఇదే ప్రథమ ప్రయత్నం.

"ఇటువంటి గ్రంథాన్నొకదాన్ని తీసుకొద్దామని అఖిల భారత సాహిత్య అకాడమీ' ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ చాలకాలంగా ప్రయత్నిస్తున్నాయి. కాని ఈ విషయంలో ఈ రెండూ సంస్థలూ నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేక పోయాయి.

ఇపుడు నవ్యసాహితీ సమితివారు "ఎవరెవరు" గ్రంథాన్ని తెలుగులోకి తెచ్చారు. దీన్ని తీసుకురావడానికి 14 రోజులు పట్టింది. ఇది చాల స్వల్పకాలం. ఈ గ్రంథంలో జరుగుతున్న కొందరి పేర్లు ఎక్కకపోయి నా అది ఉద్దేశ పూర్వకంగా జరిగిన తప్పుగాదని నామనవి. వ్యక్తిది తక్కువగా వుండడమే అందుకు కారణంగా భావించ గోర్తాను. కొలదికాలంలో "ఎవరెవరు" గ్రంథాన్ని సమగ్రంగా రూపొందించాలని భావించ బడింది.

ప్రత్యేక విషయం

"ఈ గ్రంథంలోని రచయితల జీవిత చిత్రణలో మరో ప్రధాన అంశం ఏమంటే, ఈ రచయితలు జాతీయోద్యమాలలో పాల్గొని ఉండడం. అనేక మంది యువ రచయితలు పైకి వస్తున్నారు. వీరు మానవ వైతన్యాన్ని మూడు పూవులూ, ఆరు కాయలుగా వర్ధిల్లజేయడానిక

'నాగార్జున సాగర్‌ను త్వరగా పూర్తిచేయాలి'

ఒంగోలుతాలూకా రైతుమహాసభ తీర్మానం

అద్దంకి, మే 3

నాగార్జునసాగర్ ప్రాజెక్టును జాతీయప్రాజెక్టుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని, ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని కోరుతూ గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకా రైతు మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ అద్దంకిలో ఏప్రిల్ 24,25 తేదీలలో జరిగింది. 30 గ్రామాల నుండి 60 మంది ప్రతినిధులు హాజరైనారు. మహాసభను జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ మూదాల నారాయణస్వామిగారు ప్రారంభించారు.

అనంతరం తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ ఇమ్మనేని సుబ్బయ్యగారు గత రెండు సంవత్సరాల తాలూకా సంఘ కార్యకలాపాలపై నివేదిక ప్రవేశపెట్టారు. తరువాత రిపోర్టుమీద, నేడు రైతాంగాన్ని యెదుర్కొంటున్న సమస్యలమీద చర్చలు జరిగాయి. కొన్ని సూచనలతో నివేదికను ఆమోదించారు.

నూతన సంవత్సరానికి తిరిగి యీ బిగువ వారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ పాటిబండ్ల రంగనాయకులు, ఉపాధ్యక్షులు శ్రీ మూదనగుంట సింగయ్య, శ్రీ కశారి బలరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఇమ్మనేని సుబ్బయ్య, సహాయ కార్యదర్శి శ్రీ భోగిరెడ్డి స్వామిరెడ్డి, కోశాధికారి శ్రీ గోగినేని న్యాయాధర్తరాజు, మరొక 12 మంది సభ్యులు.

25 వ తేదీ రాత్రి శ్రీ పాటిబండ్ల రంగనాయకులుగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగింది. చుట్టుప్రక్క గ్రామాల నుండి రెండు వేలకు పైగా ప్రజలు వచ్చారు. రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ కొల్లా వెంకయ్య, మందపాటి నాగిరెడ్డి (ఎం. ఎల్. ఏ) శ్రీ మూదాల నారాయణస్వామిగార్లు మాట్లాడిన తరువాత అధ్యక్షుని వందన సమర్పణతో సభ ముగిసింది. సభానంతరం ప్రసాద్‌దళం వారిచే బొబ్బిలి యుద్ధం బుర్రకథ చెప్పబడింది.

నేటి పన్నుల విధానాన్ని మార్చి ఆదాయాన్ని బట్టి పన్ను విధించాలని వ్యాపార సంఘాలపై పన్నురద్దు చేయాలని మహాసభలో తీర్మానించారు.

ఉప్పునుకోసం ఎరువులను సహకార సంఘాలకు సప్లయి చేయాలని, వాటి అమ్మకాలపై కొరకు ప్రజాప్రతినిధులతో అఖిలపక్ష కమిటీలను యేర్పాటుచేయాలని కోరారు. కోస్తాప్రాంత ప్రజలకు అదనంగా కోటాలు ఇచ్చి ఎక్కువ సప్లయి చేయాలని తీర్మానించారు.

కొర్లపాడు బ్లాకు కేంద్రాన్ని అద్దంకి మార్కాపురాలకు కోరారు.

కృష్ణా కొమ్మమూరు బ్రాంచి యస్కేలు కాలువను ఇప్పటివరకు పూర్తికాని, పైఫన్లు - కాలువ పనులు పంటకాలువలు, పంపింగ్ సెట్లు వగైరాలు త్వరగా ఏర్పాటుచేసి వచ్చే పంటకు నీరు అందివ్వాలని ఆ కాలువ చివటపాలెం, అమృతపురాల గ్రామాలకు ఉపయోగపడేలాగున పంటచెర్వులకు తూర్పుగా గుండ్లకమ్మనదికు పాడిగించాలని వేరొక తీర్మానం చేశారు.

ఛందలూరు, కొణిజేడు, భీమవరం, ప్రజలు నీటి ఎద్దడివల్ల సుమారు రెండు మూడు మైళ్ళదూరం వెళ్ళి తెచ్చుకొనవలసివస్తున్నది. ఈ పనిభారంతో రైతాంగ వ్యవసాయ పనులకి ఇబ్బంది కలుగుతున్నది. గనుక ప్రభుత్వం వెంటనే ఒక టాంకునుపంపి సహాయపడాలని కోరారు.

టి. పి. త్రిపురములు తెలుగులో వుండాలని మరొక తీర్మానం చేశారు.

అద్దంకి దగ్గర భవభాని చెరువుక్రింద సుమారు వెయ్యి ఎకరములకు పైగా భూమిసాగు చేస్తున్నారు. చెరువు పూడికతీయక పూడుపేరి ప్రతిసంవత్సరం పంట దక్కటంలేదు. గనుక దగ్గరనే వున్న గుండ్లకమ్మనీరు చెరువుకు వచ్చేట్లు ప్రభుత్వం లేగన యేర్పాటు చేయాలని కోరారు.

పొన్నూరులో అగ్నిప్రమాదం

40 యిండ్లు దగ్ధం

పొన్నూరు, మే 2

బాపట్ల తాలూకా పొన్నూరులో 7 వ వార్డులో ఏప్రిల్ 28 వ తేదీ నిప్పు అంటుకొని సుమారు 40 యిళ్ళు కాలిపోయాయి. స్థానిక కమ్యూనిస్టు పార్టీవారు అగ్నిబాధితులకు తమ్మినేని దాసుపట్టడం తీసుకువెళ్ళి తగుసహాయం అందించవలసిందిగా కోరారు. టింబర్ డిపోలవారు 50 కి పైగా ఎడ్లు బొంగులు యిచ్చారు.

♦ ♦ ♦

మధిర తాలూకా మడుపల్లె గ్రామంలో మొన్న రాత్రి 8 యిండ్లు కాలిపోయాయి. దాదాపు పదివేల రూపాయల ఆస్తి నష్టమైంది. యిండ్లు కాలిన గుడిసెవంతులు కావడితో సామాన్లు వగైరా అమ్ముకొని జీవించేవారు.

ఏలూరు జూట్ లేబరు యూనియన్ వార్షికోత్సవం

ఏలూరు, మే 2

ఏలూరు జూట్ లేబరు యూనియన్ సభ్యుల సమావేశం శ్రీ కేసరి టాకీసు హాలులో శ్రీ మెట్టపల్లి అచ్యుతరామయ్యగారి అధ్యక్షతను నిన్న జరిగింది.

శ్రీ అప్పలూరి సత్యేశ్వరరావుగారు యూనియన్ కార్యకలాపాలు సమీక్షించారు.

తరువాత ఎ. పి. టి. యు. సి. కార్యదర్శి శ్రీ సత్యేశ్వగట్ల సత్యనారాయణగారు మే దినోత్సవాన్ని గురించి కార్మికుల కర్తవ్యాలు గురించి విపులంగా మాట్లాడారు.

1959-60 జమా-ఖర్చులను ఆమోదించిన తర్వాత నూతన కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా యీ క్రింది వారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ గారపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ ఎం. వి. ఎస్. కపర్ది, కార్యదర్శి శ్రీ పూడి అప్పలస్వామి, సంయుక్త కార్యదర్శి శ్రీ అత్తులూరి సత్యేశ్వరరావు, కోశాధికారిణి శ్రీమతి వి. విమలాదేవి, కార్యవర్గ సభ్యులుగా వివిధ డిపార్టుమెంటుల నుండి 22 మందిని ఎన్నుకొన్నారు.

ఆంధ్రమునిసిపల్ అండ్ లోకల్ బోర్డ్సు ఎంప్లాయీస్ యూనియన్ వారి కోర్కెలు న్యాయమని భావిస్తూ, వారి కోర్కెలను వెంటనే తీర్చి సమ్మె జరగకుండా చూచి ప్రజాకోణ్యానికి యిబ్బందిలేకుండగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

రాయలసీమ ఆర్గనైజర్ల రాజకీయ పాఠశాల

ఇల్లూరు, మే 2

రాయలసీమ కమ్యూనిస్టుఆర్గనైజర్ల రాజకీయ పాఠశాల అనంతపురము తాలూకా ఇల్లూరుగ్రామములో ఏప్రిల్ 27 నుండి జరుగుతున్నది. పాఠశాల ప్రారంభోత్సవానికి అనంతపురము జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బిరుకల్లు సదాశివన్ ఎం. ఎల్. సి. గారు అధ్యక్షత వహించారు. కర్నూలు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారు ప్రారంభోత్సవంచేశారు. చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురము జిల్లాల నుండి 50 మంది విద్యార్థులు హాజరయినారు. ఉపాధ్యాయులుగా శ్రీ యుతులు నీలం రాజశేఖరరెడ్డి, వి. కె. ఆదినారాయణరెడ్డి, యన్. శివరామిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డిగార్లు పని చేస్తున్నారు. (వి. వి.)

ఇల్లూరులో బహిరంగసభ

ఇల్లూరు, మే 3

అనంతపురం జిల్లా ఇల్లూరు గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన నిన్న రాత్రి బహిరంగసభ జరిగింది. శ్రీ బిరుకల్లు సదాశివన్ యం. యల్. సి. గారు అధ్యక్షత వహించారు. కర్నూలుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారు ఉపన్యసిస్తూ "భారతదేశము స్వతంత్రము పొందినప్పటినుండి జీవన ప్రమాణము ఎంత పెరిగింది అంటే నిత్యజీవితావసర వస్తువుల ధరలు కొనలేనిస్థితిలోకి వచ్చినవి. స్వతంత్రం సంపాదించిన మొదటలో ప్రభుత్వానికి భూమిపైన పన్ను 50 కోట్ల రూపాయలు వసూలు చెల్లించేవారు. కాని, ఇప్పుడు ఆ పన్నులు 90 కోట్ల రూపాయలు అయినవి. మొత్తం పన్నులు ఆ రోజు అంటే 1950 లో 700 కోట్ల రూపాయలైతే ఈరోజు అనగా 1200 కోట్లకు పెరిగాయి" అన్నారు.

కడపజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యన్. శివరామిరెడ్డి గారు కేరళలో కమ్యూనిస్టు పరిపాలను గురించి, ఏ విధంగా ఆ ప్రభుత్వాన్ని అధికారమునుండి అక్రమంగా తీసివేసినదీ వివరించారు. (వి. వి.)

భూమి నుండి కౌల్దార్ల బేదఖల్

చోడవరం, మే 2

విశాఖజిల్లా చోడవరం తాలూకా మాడుగుల శాసనసభ్యులు శ్రీ దొండా శ్రీరామమూర్తి (మాజీసోషలిస్టు) గారు భూ సంస్కరణలు రానున్నవని తమ భూములను విక్రయించేస్తున్నట్లు తెలుస్తున్నది. "మీరు కొంటారా? యితరులకు అమ్ముకుంటారా?" అని తన కౌలుదార్లపై ఒత్తిడి తెస్తున్నారట. యిప్పటికే సుమారు 200 ఎకరములనుండి కౌలుదార్లను తొలగించినట్లు తెలుస్తున్నది. విజయరామరాజు పేటలో రైతుల పాకలు వగైరాలు పీకి పారవేయించారుకూడా.

నూతనంగా స్వతంత్రం పొందిన టోగోలాండ్‌కు, రష్యాకు మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడినట్లు మాస్కో నుండి వార్త.

పాలకొండకు ముఖ్యమంత్రి రాక

పాలకొండ, మే 2

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు ఏప్రిల్ 30 న పాలకొండ వచ్చారు. పాలకొండ పంచాయతీబోర్డువారి ఆధ్వర్యాన సంతమార్కెట్టులో బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ లంకలాపు లక్ష్మణదాసుగారు అధ్యక్షత వహించారు. పాలకొండ ఎం.ఎల్.ఎ. శ్రీ పి.యస్. అప్పారావు మాట్లాడుతూ పాలకొండ తాలూకాలోవున్న పనసనందివాడ ప్రాజెక్టు నిర్మాణం గూర్చి ప్రభుత్వం జాప్యం చేస్తున్నదనీ, ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన నీరుపుట్టపల్లి, పాలకొండ తాలూకాలలో సమృద్ధిగా నీరు సరఫరా కాగలదనీ, తత్ఫలితంగా అధికాహారోత్పత్తి కాగలదనీ అన్నారు.

తరువాత పంచాయతీ అధ్యక్షులు శ్రీ వై. ఆంజనేయ పాత్రుడుగారు పంచాయతీ తరఫున ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

పాలకొండ మంచినీటి సరఫరా పథకానికై (రు 5,46000) తాము రు 17200 లు చెల్లించామనీ, దీనికి కంటనే కార్యరూపం ధరింప జేయాలనీ, అన్నవరం గ్రామాన్ని పాలకొండ పంచాయతీలో చేర్చాలని అ వినతి పత్రంలో కోరారు.

సంకిలి వంతెన పునర్నిర్మాణం అవసరమని తాలూకా రైతుసంఘం తరఫున శ్రీ గేదెల అప్పలనూరపు నాయుడుగారు యింకొక మెమోరాండాన్ని యిచ్చారు.

తరువాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పనస నందివాడ ప్రాజెక్టుకు వీలైనంత త్వరలో ప్రారంభోత్సవం జరిపిస్తామని హామీ యిచ్చారు. (వి. వి.)

మాచర్లలో చోరీలు

మాచర్ల, మే 4

మాచర్ల చుట్టుపట్ల గ్రామాలలో ఒక నెలరోజులనుండి దారి దోపిళ్లు, ఇండ్లలో దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నవి. ప్రజలు వేసవిలో మామూలుగా ఆరు బయట పండుకొనేవారు. ఇప్పుడు ఈ దొంగల భయంతో మూతిమీద్దెలలోనే పడుకొంటున్నారు. ఇంతవరకు పోలీసువారు ఆచూకీ తీయలేదు. అనేకమంది పోలీసులకు రిపోర్టు చేసినప్పటికి ఫలితం లేకుండా ఉంది. ఇరవైమందిగల ఒక ముఠావచ్చి, ఈ ప్రాంతంలో దొంగతనాలు చేస్తున్నట్లు తెలిసింది.

సిమెంటు ఫ్యాక్టరీ కర్మాగార కాలనీలో ఒకే రాత్రి రెండు యిండ్లలోపడి బంగారం ఇతర సామానులు రు. 500 వరకు దోచారు.

వీరంతా పోలీసులకు రిపోర్టు యిచ్చారు. రిపోర్టులు యివ్వని వి అనేకమున్నవి.

నీటి పంపకం తగాదా పరిష్కారం

ఇందుపూరు, మే 3

కోవూరు తాలూకా ఇందుపూరు గ్రామంలో పురిణి ఇరిగేషన్ తూము క్రింద గునపాటి కృష్ణారెడ్డి, ఏలూరు గోపాలరెడ్డి మొదలగువారు కాల్వ క్రింద బీదరైతులైన షేక్ రసూల్ సాహెబ్, తలపనేని వెంకయ్య మొదలగు 20 మంది రైతులకు అక్రమంగా ఆయకట్టులోవున్న 22 ఎకరములకు గత 10 సంవత్సరముల నుండి నీరు పారనీయక చేస్తూ వచ్చారు. మాజీ గ్రామ పంచాయతీ ప్రెసిడెంటు ఏలూరు బాబురెడ్డి కోవూరుతాలూకా రైతుసంఘ అధ్యక్షులు ఏలూరుదళరథ రామయ్యగారలు తీవ్రంగా కృషిచేసిన ఫలితంగా, అల్లూరు ఓవర్సీరు, గ్రామ పెద్దలు, అల్లూరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్, శాసనసభ్యులు శ్రీ బి. శంకరయ్యగార్ల సలహాప్రకారం రాజీజరిగి తగాదా పరిష్కారమైనది. జ్వేషాలకు కారణం అయిన నీటిపంపకం తగాదా రాజీ జరిగినందువలన గ్రామంలో ఎంతో సంతోషంగావున్నది.

జగ్గయ్యపేట బ్లాకు ప్రారంభోత్సవం

జగ్గయ్యపేట, మే 5

జగ్గయ్యపేట జాతీయ విస్తరణ కేంద్ర ప్రారంభోత్సవం నిన్న శ్రీ బి. సి. గంగోపాధ్యాయ (జిల్లాకలెక్టరు) గారి అధ్యక్షతను జరిగింది. శ్రీ శ్రీరాం అప్పన్న శ్రేష్ఠిగారు జెండా ప్రతిష్ఠాపన గావించారు. శ్రీ రాజా యార్లగడ్డ శివరామప్రసాద్‌గారు(ఎం. ఎల్. ఎ) జగ్గయ్యపేట బ్లాక్ ఏరియాను మాపే చిత్రపటంతో గూడిన జ్యోతిని వెలిగించారు. వ్యవసాయ శాఖవారు వ్యవసాయ ప్రదర్శనములు యేర్పాటు చేశారు. శ్రీ వి. ఆర్. జి. కె. యం. ప్రసాద్ గారి (బ్లాకుఅభ్యర్థులు) అభినందనాలతో సభ ముగిసింది.

మరికొన్ని చోట్ల మే దినోత్సవాలు

విచిత్ర వేషాలతో, వేడ్కలతో కార్మిక, కర్షకుల సంఘీభావం

ఆదోని, మే 3

ఆదోని మునిసిపల్ వర్కర్సు కాలనీలో తెల్లవారుఝామునే స్త్రీలు సమిష్టిగా పేడనీళ్ళు చల్లి మేడే ముగ్గులు అలంకరించారు. ఉదయం రాయలసీమ మిల్లు, కొత్తారి మిల్లు, కెంబూ మిల్లు కార్మికులు, సైకిళ్ళ ఊరేగింపులో మునిసిపల్ మైదానం చేరుకున్నారు. అక్కడ అరుణ పతాకాన్ని శ్రీ ఎన్. రామన్న, రాయలసీమ మిల్ వికృకార్మిక సంఘం జండాను శ్రీ కృష్ణమూర్తి, టెక్స్‌టయిల్ లేబర్ యూనియన్ జండాను శ్రీ బి. యాపిలయ్య, మునిసిపల్ వర్కర్సు యూనియన్ జండాను శ్రీ కె. ఆంజనేయులు గార్లు ఎగుర వేశారు. జండా వందనం జరిపి పెద్ద సైకిల్ పూరేగింపు పట్టణ ముఖ్యవీధుల్లోను, కార్మిక పేటల్లోనూ తిరిగింది.

సాయంత్రం 3 గంటలనుండి కార్మికులు తమ తమ వీధులనుండి ఊరేగింపులతో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుచేరారు. కొత్తారి మిల్లు కార్మికుల "లెజం దళం" వచ్చింది. కర్ర, కత్తి సాములతోనూ, స్త్రీలు, పురుషులు, పిల్లలువచ్చి చేరారు. బోయవీధి కార్మికులు కీలుగుర్రాలు, కర్రసాము, పెద్దబొమ్మలతో, రైతులు కార్మికులు ఎద్దులతో, వాయిద్యాలతో, రాయలసీమ మిల్లు కార్మికులు "లెజందళం" డ్రస్సులతో కర్ర, కత్తి సాము విచిత్రవేషాలతో, మున్సిపల్ కార్మికులతో ఊరేగింపు పెద్దగా సాగింది. రైతుకూలివ్యతాచిహ్నంగా నుత్తి, కొడవలి ప్రాసిన పెద్ద పటము అలంకరించిన బండిలో కెట్టిద్దరు ఊరేగించారు. వివిధ సంఘాల బ్యానర్లు, నినాదాలు వ్రాసిన తడికలు, వాయిద్యాలతో పట్టణం మొత్తం దద్దరిల్లింది. సాయంత్రం ఈ పూరేగింపు మునిసిపల్ మైదానం చేరుకొని అక్కడ బహిరంగసభ జరిపారు. శ్రీ హెచ్. రంగయ్య (అడ్వకేటు) అధ్యక్షత వహించారు. శ్రీ ఆఖిల్ హుసేన్, శ్రీ యు. వీరన్న, శ్రీ కె. ఆంజనేయులు గార్లు మే దిన ప్రాముఖ్యాన్ని గూర్చి, ప్రపంచకార్మిక ఉద్యమాన్ని గూర్చి వివరించారు. పట్టణంలో ఎ. ఎస్. టి. యు. సి. వారి దౌర్జన్య చర్యలనుగూర్చి నిరసిస్తీకరించారు.

లెజం దళాలకు కర్ర కత్తిసాములో తమ చాకచక్యం ప్రదర్శించిన వారికి పతకాల బహుమానం ప్రకటించారు.

నెల్లూరులో

నెల్లూరు పట్టణంలో మే దినోత్సవం అత్యుత్సాహంగా జరిగింది. హోటలు వర్కర్సు యూనియన్ కోరికపై హోటలు యజమానుల సంఘంవారు ఆ రోజు పట్టణంలోని హోటళ్ళన్నీ మూసివేసి సెలవుగా ప్రకటించారు.

సాయంకాలం 5 గంటలనుండి రైల్వే ఫీడరు రోడ్డులోని కమ్యూనిస్టుపార్టీ ఆఫీసువద్దనుండి పెద్ద ఊరేగింపు బయలుదేరింది. ఊరేగింపులో హోటలు వర్కర్సు యూనియన్, నెల్లూరుజిల్లా మోటారు లేబరు యూనియన్, మునిసిపల్ వర్కర్సు యూనియన్, కమ్యూనిస్టుపార్టీలు పాల్గొన్నాయి. 17 వ వార్డునుండివచ్చిన ప్రభ, నెమిలిపేపాలు ఊరేగింపుకు వన్నె తెచ్చాయి. ట్రంకు రోడ్డు, రాజవీధి, చిన్నబజారు పెద్ద బజారులగుండా సాగి బహిరంగసభ జరిగే టవునుహాలు ఆవరణకు ఊరేగింపు చేరుకున్నది.

అక్కడ శ్రీ పి. రామకోటయ్యగారి అధ్యక్షతను బహిరంగసభజరిగింది. మే దినోత్సవ ప్రాముఖ్యతను గూర్చి, నెల్లూరు మున్సిపల్ వ్యవహారాలను గూర్చి నెల్లూరుజిల్లా మోటారు లేబరు యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ వి. అనంతరామయ్య, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బస్వారెడ్డి శంకరయ్య, ఎం.ఎల్.ఏ శ్రీరామకోటయ్యగార్లు వివరించారు. (వి. వి.)

ఖమ్మంలో

మే ఒకటో తేదీన ఖమ్మంలో వివిధ పేటలలో అరుణపతాకాలు ఎగురవేయబడినవి. రాత్రి తుర్కులగడ్డలో జరిగిన బహిరంగసభలో పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ జర్జర్ల రాఘవయ్య, శ్రీ యర్రా వెంకయ్య, శాసనసభ్యులు శ్రీ నామవరపు పెద్దన్నగారలు మేడే ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. తరువాత బురహాన్‌పురం యువజన నాట్యమండలి వారిచే వైజ్ఞానిక కార్యక్రమాలు జర్పబడినవి. (వి. వి.)

విజయవాడలో

విజయవాడలో మే డే సందర్భంగా శ్రీపంగులూరు వాసుదేవరావు స్మారక సభ 2వ తేదీ రాత్రి కె. ఎస్. ఆర్. ఆంజనేయులుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ కాగితాల కృష్ణమూర్తి, శ్రీ కె. ఎస్. ఆర్. ఆంజనేయులుగార్లు మాట్లాడారు.

సభానంతరము విద్యాధరపురం

టెలిగ్రాఫ్ ఉద్యోగుల సహకార సంఘం

పోస్టుమాస్టర్ జనరల్‌చే ప్రారంభోత్సవం

విశాఖపట్నం, మే 4

ఆంధ్రప్రదేశ్ తంతితపాలా సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ బి. యస్. రావుగారు తన అధికార హోదాలో మొదటి సారిగా విశాఖపట్నం వచ్చినపుడు, విశాఖ డివిజన్‌లోని టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సహకార పరపతి సంఘాన్ని నిన్న సాయంత్రం విశాఖ డివిజనల్ టెలిగ్రాఫ్ ఇంజనీర్‌గారి కార్యాలయంలో ప్రారంభించారు. ఇది వారంతోజుల క్రితమే రిజిస్టరయింది. ఈ ప్రారంభోత్సవానికి విశాఖ డివిజన్ టెలిగ్రాఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. వి. రాయుడుగారు రధ్యక్షత వహించారు.

ఆంధ్రా సర్కిల్‌లో తంతితపాలా శాఖలోని ఉద్యోగులు యిట్టి సహకార సంఘాన్ని స్థాపించుకోవడం యిదే మొదటిసారి. యిచ్ఛాపురం మొదలు విజయవాడవరకు విస్తరించివున్న విశాఖ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ డివిజన్‌లోని అన్నితరగతుల టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగులకు యీ సంఘం బుణ సౌకర్యాలను కలగజేస్తుంది.

ఈ సభ సందర్భంగా టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ రిక్రియేషన్ క్లబ్ సభ్యులు (ఉద్యోగులు) తమ క్లబ్ ఆధ్వర్యాన శ్రీ గొల్లపూడి మారుతీరావుగారు రచించిన "విలువలు" అనే నాటికను ప్రదర్శించారు. (వి. వి.)

మద్రాసు రాష్ట్రంలో జవుళికార్మికసమ్మె

మద్రాసు, మే 6

మిల్లుయజమానులు, జవుళికార్మికుల మూలవేతనాల పెంపుదలను కూడ అమలుజరపనిరాకరించినందుకు అసమ్మతిగా మద్రాసురాష్ట్రి మంతటా మే నెల 24 వ తేదీన కార్మికులు సమ్మె చేస్తారని తమిళనాడ్ హిందూజన్ దూర్‌సభ ప్రతినిధి శ్రీ ఎస్. సి. సి ఆంథోనిపిళ్ళై, తమిళనాడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రతినిధి శ్రీ టి. ఆర్. గణేశన్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

ఒక్క వి. ఎన్. టి. యు. సి. తప్ప, తక్కిన యూనియన్‌లు ఇందుకు అంగీకరించాయి. హెచ్. ఎం. ఎస్., ఎ. ఐ. టి. యు. సి. లకు అనుబంధంపబడిన యూనియన్‌లు సమ్మె నోటీసులు అందజేయడానికి, సమ్మెలో పాల్గొనడానికి తమ అంగీకారం తెలిపాయి. అలాగే మెట్టూరు మిల్లు వర్కర్స్ యూనియన్, మరికొన్ని స్వతంత్ర యూనియన్‌లు సమ్మె జరపడానికి ఒప్పుకున్నాయి.

పెండ్లి కానుకలు

మధిర, మే 4

మధిర తాలూకా తుర్లపాడు గ్రామం కాపురస్థులైన శ్రీ పింగళి అప్పిరెడ్డిగారు తమ మేనకోడలు వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టికి రు 10 లు విరాళ మిచ్చారు.

* * *

నూజివీడు తాలూకా మునుమూరు గ్రామస్థులు శ్రీ ఆలూరు వెంకటేశ్వరరావు, శ్రీమతి భరతమాతగార్ల వివాహ సందర్భంలో వరుడు కమ్యూనిస్టుపార్టీ నిధికి రు 50 లు విరాళం యిచ్చారు.

రామచంద్రపురం మున్సిపల్ పన్నులు

రామచంద్రపురం, మే 6

రామచంద్రపురం మునిసిపల్ రేటు పేయర్సు ఎసోసియేషన్ కార్యనిర్వాహకవర్గ సమావేశము సంఘాధ్యక్షులు శ్రీ బి. ఎస్. ప్రకాశరావుగారి అధ్యక్షతను మొన్న కిపోరుటాకీసులో జరిగింది. కార్యదర్శి శ్రీ పిల్లాలోవ రాజుగారు ప్రవేశపెట్టిన అంశములను చర్చించిన తర్వాత న్యాయమైన విధముగా పన్నులను రివైజు చేయవలసిందిగా కమిషనరుకు ఉత్తర్వులు జారీ చేయమని ప్రభుత్వాన్ని ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ లోకల్ బోర్డ్సును కోరుతూ తీర్మానంచేశారు.

డుర్గా ఆర్టు థియేటరు వారిచే "పల్లె పడుచు" నాటకము ప్రదర్శింపబడింది.

పెదకాకానిలోను, కరీంనగర్‌లోను కూడా మే దినోత్సవాలు జరిగాయి. రెండుచోట్ల బహిరంగసభలు జరిపారు.

సభలు - సమావేశాలు

పల్నాడు తాలూకా కమ్యూనిస్టు కమిటీసమావేశం జూలకంటి గ్రామంలో ఈ నెల 12 న జరుగుతుంది.

♦ ♦ ♦

శ్రీకాకుళంజిల్లా యువజన సంఘ ఆర్గనైజింగ్ కమిటీ విస్తృత సమావేశం యీ నెల 12 వ తేదీన శ్రీకాకుళం తాలూకా కణుగుల వలసలో జరుగుతుంది. (కణుగులవలస రావటానికి ఆమదాలవలస స్టేషన్‌కు చేరుకోవాలి. స్టేషన్‌లో వాలంటీర్సు వుంటారు.)

♦ ♦ ♦

నూజివీడుతాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 10 వ తేదీన నూజివీడు కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరుగుతుంది. కార్యవర్గ సభ్యులంతా 12 గంటలకు రావాలి.

* * *

నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం మే 12 వ తేదీ ఉదయం 9 గంటలకు నూజివీడు పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

♦ ♦ ♦

కృష్ణాజిల్లా యువజనసంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 14 వ తేదీ 12 గంటలనుండి విజయవాడ, హనుమంతరాయ గ్రంథాలయంలో జరుగుతుంది.

* * *

నెల్లూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గసమావేశం నెల్లూరులో 10-6-50 న ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది.

బస్సు క్రిందపడి బాలుని దుర్మరణం

కోట, మే 3

నెల్లూరుజిల్లా కోటకు ఒక మైలు సమీపంలో (రైసుమిల్లు వద్ద) కె. ఎస్. ఎం. టి. సర్వీసు (ఎ. పి. ఎస్ 1210) బాలిరెడ్డిపాళెం- బుచ్చిరెడ్డిపాళెం బస్సు ఉదయం 6-30 గంటలకు బాలిరెడ్డిపాళెం నుండి కోటకు వస్తూయున్నప్పుడు 10 సంవత్సరముల బాలుడు పశువులు తోలుకొని రోడ్డు దాటుతుండగా బస్సు క్రిందపడి వెంటనే చనిపోయినాడు. డ్రయివరును పోలీసులు రిమాండులో వుంచినారు.

"ప్రజామోర" స్వగృహ ప్రవేశం

రాజంపేట, మే 2

రాజంపేట నుండి వెలువడే "ప్రజామోర" వారపత్రిక స్వంత భవన ప్రవేశం ఏప్రిల్ 28 న జరిగింది. డా॥ ఎ. రంగనాథం ఎం.బి.బి.ఎస్. గారు ప్రవేశోత్సవాన్ని జరిపారు. పలువురు ప్రముఖులు రాయలసీమలో పత్రికలకుస్వంత భవనమరుదని సంపాదకుణ్ణి అభినందించారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్ మున్నగు ప్రముఖులు సందేశాలు పంపారు. సంపాదకుడు శ్రీ ఆరెం అన్నయ్యగారి అభివందనాలతో సమావేశం ముగిసింది.

బొంబాయి ఆంధ్ర జనసంఘ వార్షికోత్సవం

బొంబాయి, మే 2

బొంబాయి ఆంధ్ర జనసంఘం 15 వ వార్షికోత్సవం పర్లీలోని సాయిగురూజీ మైదానములో జరిగింది. కార్యదర్శి శ్రీ పడిగె నారాయణగారు వార్షిక నివేదికను చదివి వినిపించారు. సభలో హైద్రాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘ మాజీ కార్యదర్శి శ్రీ వి. జి. గూడాగారు సంఘ అభివృద్ధిని గురించి మాట్లాడారు. మరికొందరు మాట్లాడిన తరువాత నల్లగొండజిల్లా రాఘవరెడ్డి దళంవారి గొల్లకుర్రలు చెప్పబడినవి. సభకు ఆరువేలమంది ప్రజలు వచ్చినారు. నవ మహారాష్ట్రి అవతరణకు యెడతెరిపిలేని పోరాటాన్ని జరిపి, మహారాష్ట్రిమునుసాధించుకున్న మహారాష్ట్రి ప్రజలను, మహా గుజరాత్‌ను సాధించుకున్న గుజరాతీలను సభవారు అభినందించారు.

పాఠశాల వార్షికోత్సవం

పెద్దాపురం, మే 3

పెద్దాపురం ప్రభుత్వ బాలికా మాధ్యమిక పాఠశాల ప్రథమ వార్షికోత్సవము శ్రీ ఎస్. వి. సుబ్బయ్య నాయుడు (ఆర్. డి. ఓ) గారి అధ్యక్షతన నిన్న జరిగింది.

సాయంకాలం జరిగిన సభలో కుమారి ఇ. సీతాదేవి (ప్రధానోపాధ్యాయిని) పాఠశాలను గురించిన సమగ్రమైన నివేదిక చదివారు. పాఠశాలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతపై చాలామంది మాట్లాడారు. అనంతరం పాఠశాల విద్యార్థినులచే విచిత్ర వేషములు, నాటికలు, నృత్యములు, మొదలగు వినోదప్రదర్శనములు ప్రదర్శింపబడినవి. శ్రీమతి యస్. వి. లక్ష్మమ్మ సుబ్బయ్య నాయుడు గారు బహుమతులు పంచిపెట్టారు.

పెద్దాపురం, మే 6

పెద్దాపురం మున్సిపల్ కార్మికులకు గత మూడు మాసాల బకాయితో పాటుగా మే నెలవి రు 50 లు కూడా మొన్నయిచ్చారు.

ఇక చేటుకూచాచార్ల జీతభత్యాల విషయం పేచీలోవుంది,

లేఖలు

రేపల్లె, కూచనపూడి ఓటర్ల జాబితాల తయారీ

ఆర్యా,

రేపల్లె, కూచనపూడి నియోజకవర్గాల ఓటర్ల జాబితాలు తయారుచేసి రేపల్లె తాలూకా ఆఫీసులోను, కూచనపూడి పంచాయితీ ఆఫీసులోను ప్రజల పరిశీలనార్థం 2-5-60 నుండి ప్రిలిమినరీ పబ్లికేషను జరిగింది. ప్రజల సమాచారం కొరకు ప్రతి గ్రామంలోని ఆ గ్రామం తాలూకు ఓటర్ల ప్రాథమిక జ

తృతీయ ప్రణాళికలో 15 వైద్యకళాశాలలు

కేంద్ర ప్రభుత్వ సహాయంతో వివిధ రాష్ట్రాలలో నెలకొల్పే సూచన

న్యూఢిల్లీ, మే 8

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వ సహాయంతో వివిధ రాష్ట్రాలలో దాదాపు పదిహేను వైద్యకళాశాలలు నెలకొల్పబడవచ్చునని నేడిక్కడ తెలిసింది.

దేశీయ వైద్య విధానాన్ని అభివృద్ధి పరచే కార్యక్రమం క్రింద కొత్తగా కాలుగు ఆయుర్వేద వైద్యకళాశాలలను, అదనంగా దాదాపు వంద ఆయుర్వేద వైద్య చికిత్సాలయాలను స్థాపించే సూచనలు ఉన్నాయి.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తృతీయ ప్రణాళిక కోసం, ప్రణాళికా సంఘం రు 800 కోట్లు కేటాయించడానికి తుదిసారిగా అంగీకరించినట్లు తెలిసింది. ఈ మొత్తం ప్రథమ, ద్వితీయ ప్రణాళికలకు కేటాయించిన మొత్తం కంటే ఎక్కువే. అయినప్పటికీ శాఖాన్నిబట్టి చూస్తే తక్కువ. ప్రథమ ప్రణాళికలో ఆరోగ్యంకోసం కేటాయించిన మొత్తం రు 140 కోట్లు; ఇది మొత్తం పెట్టుబడిలో 5 90% (దాదాపు నూటికి ఆరువంతులు). ద్వితీయ ప్రణాళికలో కేటాయించిన మొత్తం రు 274 కోట్లు; ఇది మొత్తం పెట్టుబడిలో 5 7% (దాదాపు నూటికి ఆరువంతులు). తృతీయ ప్రణాళికలో కేటాయించే మొత్తం 4.3% (నూటికి నాలుగువంతులకు పైగా ఉంటుంది); ప్రభుత్వరంగంలో తలపెట్టిన మొత్తం పెట్టుబడి దాదాపు రు 7,000 కోట్లు.

మొత్తం పదకొండు అంశాలకు డబ్బు కేటాయించినట్లు తెలిసింది. ఇందులో అంటువ్యాధుల నివారణకు ఎక్కువ మొత్తం, అంటే రు 92 కోట్లు కేటాయించబడ్డాయి. ఇందులో పట్టణానికి పైగా, అంటే దాదాపు రు 55 కోట్లు మలేరియా నివారణకు కేటాయించబడ్డాయి. ఇతర వ్యాధుల నివారణకు కేటాయించిన మొత్తాలు ఇలా ఉన్నాయి: క్షయవ్యాధి రు 12 కోట్లు; కుష్టువ్యాధి రు 7 కోట్లు; కుళాయిదం రు 7 కోట్లు; బోదకాలు రు 3 కోట్లు; ఇతర వ్యాధులు రు 3 కోట్లు.

కేటాయించిన మొత్తంలో పన్నెండింట ఒక భాగం, అంటే రు 25 కోట్లు కుటుంబ నియంత్రణకు పోతుంది. శిశువుల అభివృద్ధికి రు 30 కోట్లు, వైద్యవిద్య, పరిశోధనాభివృద్ధి కోసం రు 17 కోట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాపనకు రు 20 కోట్లు ఖర్చు పెట్టబడతాయి.

తృతీయ ప్రణాళిక ముసాయిదాను తయారుచేసినవారు ఆరోగ్యంకోసం రు 700 కోట్లకుపైగా ఖర్చుపెట్టదలచారు. ప్రణాళిక మొత్తం పెట్టుబడులు నూటికి పదివంతులకు తగ్గకుండా ఆరోగ్యానికి కేటాయించాలని కేంద్ర ఆరోగ్య సమితి సిఫార్సు చేసినట్లు సర్వల సందర్భంలో ప్రణాళికా సంఘానికి సూచించారు. కాని ఈ మొత్తంలో సగంఖర్చు పెట్టడానికికూడ ప్రణాళికా సంఘం ఆమోదించలేదు. అందుచేత ప్రణాళిక ముసాయిదాలో బాగా కోతపెట్టవలసి వచ్చింది.

మంచినీటి సరఫరాకుగాను కేటాయించిన మొత్తంలో కోతపెట్టేవందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిపుణులు అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు. అంటురోగాల వ్యాప్తిని నిరోధించడానికై దేశమంతటా పరిశుద్ధమైన నీరు అందించకుండా, ఆరోగ్యపథకాలను విస్తరింపజేసినందువల్ల ప్రయోజనం ఉండబోదని వారి అభిప్రాయం.

పట్టణ ప్రాంతాలలో మంచినీటి సరఫరాకు రు 900 కోట్లు, గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరాకు రు 300 కోట్లు కేటాయించాలని చాలాకాలం క్రిందటే ప్రభుత్వానికి సూచించబడింది. వచ్చే రెండు ప్రణాళికలలో గ్రామీణ ప్రాంతాలలోను వచ్చే రెండు, మూడు ప్రణాళికలలో పట్టణ ప్రాంతాలలోను మంచినీటి సరఫరా కార్యక్రమం పూర్తి చేయాలని కేంద్ర ఆరోగ్యసమితి సిఫార్సు చేసింది. ఇప్పుడు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరాకు కేటాయించిన మొత్తాలు ఏ మూలకూ చాలవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిపుణుల అభిప్రాయం.

దొంగ రవాణా గడియారాలు

విజయవాడ, మే 7

సెంట్రల్ ఎక్సైజుశాఖకు చెందిన డిప్టీ సూపరింటెండెంటు శ్రీ సి. రాజగోపాలాచారి, ఇన్‌స్పెక్టర్లు శ్రీ కె పుల్లయ్య, యం. చిదానందరావుగార్లు ఈనెల 3 వ తేదీన స్థానిక వర్తకులు శ్రీ యస్. వి. కె దుర్గారావుదగ్గరనుండి 32 గడియారాలు స్వాధీనపరచారు. ఇవి దొంగతనంగా రవాణా అయిన గడియారాలనీ, సుమారు 5 వేల రూపాయలు ఖరీదు చేస్తాయనీ అంటున్నారు.

ఖమ్మం ఏజెన్సీబోర్డు ఏర్పాటు

హైద్రాబాద్, మే 7

19 మంది సభ్యులతో ఖమ్మం ఏజెన్సీ జిల్లాబోర్డును నియమించారు. ఇది ఏప్రిల్ 1 నుండి మూడు సంవత్సరాలపాటు అమలులో వుంటుంది.

ఈ బోర్డులో అధికారసభ్యులు: ఖమ్మంజిల్లా కలెక్టర్; కలెక్టర్ ప్రధాన కార్యదర్శి, భద్రాచలం స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్; ఏజెన్సీ విద్యాధికారి (కాకినాడ); ఖమ్మం డివిజనల్ యింజనీరు; ఖమ్మంజిల్లా ఆరోగ్యశాఖాధికారి; ఏజెన్సీ వ్యవసాయశాఖోద్యోగి (కాకినాడ); జిల్లా వైద్యాధికారి, జిల్లాఅటవీశాఖాధికారి.

అనధికార సభ్యులు:

శ్రీయుతులు జి. వెంకటేశ్వరావు (ఖమ్మంజిల్లా పరిషత్ అధ్యక్షులు); పి. వాడీరమణరావు (ఎం. ఎల్. ఎ); మహమ్మద్ తహ్సీల్ (ఎం. ఎల్. ఎ); రాజా రాఘవరాజు ఎర్రంరాజు (వెంకటాపురం); ఎన్. వి. నరసింహం (భద్రాచలం); కె. వి శివరామశాస్త్రి (తోటపల్లి - భద్రాచలం తాలూకా); నరహరిపెట్టి సాని ప్రసాదరావు (కూనవరం); భూపతిరాజు వెంకట పతిరాజు (రామచంద్రపురం); ఆవుల భద్రయ్య (తేగడ); డాక్టర్ పి. శ్రీనివాసన్ (వీర రామచంద్రపురం). (వి. వి.)

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నిబంధనావళికి తమ ఆమోదం లభించిన తర్వాతనే అమలు పరచాలని ప్రభుత్వోద్యోగులు కోరడం చాలా విడ్డూరమైన విషయమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అన్నారు.

గురజాడపై సోవియట్ ప్రచురణ

హైద్రాబాద్, మే 8

1961 లో మహాకవి గురజాడ శతవార్షికోత్సవాలను పురస్కరించుకుని జి. శే. గురజాడ అప్పారావుగారి సాహితీ కృషిని గూర్చి సోవియట్ శాస్త్ర విజ్ఞానపరిషత్ ప్రాచ్య ప్రచురణల సంస్థ ఒక పుస్తకాన్ని ప్రచురించాలని నిర్ణయించింది. (వి వి)

అఖిలభారత తెలుగు రచయితల మహాసభ సందర్భంలో వైసంస్థ పంపించిన సందేశంలో ఈ విషయాన్ని వారు వెల్లడించారు.

ఈ సందేశంలో ఇలా ఉంది:

సోవియట్‌లోని పండితులు తెలుగు వ్యాకరణ మొకటి ప్రచురించారు. తెలుగు రష్యా నిఘంటువును కూడా మేము తయారు చేస్తున్నాము. ఆధునిక తెలుగుసాహిత్యాన్ని అధ్యయనం చేయడం, అందులోని ఉత్తమ గంధాలను అనువదించడం- వీటిపై ప్రస్తుతం మాదృష్టి కేంద్రీకరించాం నుహాకివి వేమన పద్యాలను రష్యాలోనికి అనువదించడంవల్ల మధ్యయుగాల తెలుగు సాహిత్యం చాలా అమూల్యమయిన దిగా మాసంస్థ భావిస్తున్నదని వేరే చెప్పనవసరంలేదు.

మాసంస్థ పరిశోధనలలో ఆధునిక తెలుగు వాఙ్మయ బ్రహ్మశ్రీ కందుకూరి వీరేశలింగ్గరచనలపై చెక్ భాషలో తయారుచేసిన పరిశోధనా వ్యాసం కూడ కలదు.

శ్రీ యుతులు విశ్వనాథ సత్యనారాయణ, బాపిరాజు, శ్రీశ్రీ, బుచ్చిబాబు, రెంటాల మొదలగువారి రచనలనేగాక మాస్కో, లెనిన్‌గ్రాడ్, టాష్కెంట్ నగరాల గ్రంథాలయాలను అలంకరిస్తున్నాయి."

దంత వైద్యశాలలు

కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 8

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో వివిధ రాష్ట్రాల్లోని జిల్లా ఆసుపత్రులలో 107 దంత వైద్య విభాగాలను నెలకొల్పాలని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖవారు నిర్ణయించారు.

ఈ విషయం నేడు విలుపడిన అధికార పత్రికా ప్రకటనలో తెలుపబడింది.

వీటిల్లో 58 దంత వైద్యశాలలను యిప్పటికే నెలకొల్పారు.

1956-59 సంవత్సరంలో దంతవైద్యశాలలను నెలకొల్పేందుకు అయిదు లక్షల 60 వేల 391 రూపాయలను కేంద్రప్రభుత్వం మంజూరు చేసింది.

దంత వైద్యశాలలను నెలకొల్పడానికి అయ్యే ఖర్చులో సగభాగం కేంద్రం, సగభాగం రాష్ట్రప్రభుత్వాలు భరించుతాయి.

నెహ్రూకు గాంధీ మొదలగువారి లేఖలు

ఆసియా ప్రచురణసంస్థచే ప్రచురణ

బొంబాయి, మే 8

భారత ప్రధాని శ్రీ నెహ్రూకు పలువురు ప్రముఖులు వ్రాసిన పాతజాబులను నెహ్రూ వ్రాసిన కొన్ని జాబులను బొంబాయిలోని ఆసియా ప్రచురణ సంస్థవారు ఇక్కడ ప్రచురించారు. ఇవి త్వరలో ఆవిష్కరింపబడుతాయి.

వీటిలో గాంధీజీ వ్రాసిన లేఖలు కూడా రెండున్నాయి. ఇవి ఆయన 1945 అక్టోబరులో అంటే నెహ్రూ ప్రభుత్వంలో పదవీ స్వీకారం చేయకముందు వ్రాసినవి.

ఈ లేఖల్లో గాంధీజీ చర్కా, చేతి వృత్తులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వీటి ప్రాధాన్యాన్నే నొక్కి చెప్పుతూ, నెహ్రూ సాంఘిక ఆర్థిక విధానాలపట్ల అనుమానాలు వెలిబుచ్చారు.

"నీవు నాకన్నా చాలా చిన్నవాడివి. నిన్ను నా వారసునిగా పేర్కొన్నాను. అయినప్పటికీ నేను నా వారసుని బాగా అర్థంచేసుకోవాలి. నా వారసుడూ నన్ను అర్థం చేసుకోవాలి" అన్నారు గాంధీజీ ఒక లేఖలో.

"ఇందుకు నెహ్రూ సమాధానమిస్తూ ఆధునిక ప్రపంచ సంస్థల్లో భారీయంత్ర నిర్మాణం తప్పనిసరి అని చెప్పారు.

"ప్రతి విభాగంలోనూ శాస్త్రీయ పరిశోధన ప్రాతిపదికలేనిదే మనం సాంస్కృతికంగాకూడ పురోగమించలేము" అని నెహ్రూ వ్రాశారు.

ఇటలీలో భారత రాయబారి హక్సార్

న్యూఢిల్లీ, మే 7

ఇటీవలివరకు ఆఫ్ఘనిస్తాన్‌లో భారత రాయబారిగా పనిచేసిన శ్రీ సుందర్ జాకాయజ్ హక్సార్‌ను ఇటలీలో భారత రాయబారిగా నియమించారు అదే సమయంలో వారు ఆల్బేనియా రాయబారిగాకూడా వ్యవహరిస్తారు.

బందిపోటుదొంగలపై అరెస్టువారంట్లు రద్దు

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి చర్యకు శ్రీ మహావీర త్యాగి నిరసన

లక్నో, మే 8

"ఖూనీలు, మానభంగాలు మొదలగు దారుణకృత్యాలకు ఒడిగట్టిన బందిపోటు దొంగలపై కోర్టులు జారీచేసిన అరెస్టు వారెంట్లను ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద ఉపసంహరించారు. ఈ హక్కు ఆయన కెవరిచ్చారు?" అని పార్లమెంటు సభ్యుడు శ్రీ మహావీర్ త్యాగి నేడొక ప్రకటనలో విమర్శించారు.

బందిపోటు దొంగల్లో హృదయ పరివర్తన తీసుకొనిరావడానికి ఉత్తర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి తీసుకొంటున్న వింతచర్యలను మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంటు సభ్యుడూ అయిన మహావీరత్యాగి నేడు నిరసించారు.

ఆచార్య వినోబాభావే ప్రోద్బలప్రసంగాలను విన్నంత మాత్రాన ఖూనీకోరులు, బందిపోటు దొంగలు మనస్సును మార్చుకొని పవిత్రమైన జీవితాన్ని ప్రారంభించుతారని చార్టర్ సంపూర్ణానందలాంటి వ్యక్తి ఎలా వూహిస్తున్నారో తనకు అర్థం కావడంలేదని శ్రీ త్యాగి అన్నారు.

శ్రీ త్యాగి తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:

దొంగల్లో హృదయ పరివర్తనను తీసుకొని రావాలనే లక్ష్యం మాత్రం చాలప్రశంస నీయమైన విషయమే. ముఖ్యంగా ఆచార్య వినోబాభావే లాంటి వ్యక్తుల విషయంలో. అయితే అసలు విషయంవేరు. శాంతి భద్రతలను కాపాడే బాధ్యతను దేశం కొందరిపై పెట్టింది. అలాంటివారు కాసేపటిని ధిక్కరించి తమ కిష్టమొచ్చినట్లు వ్యవహరించడం తగనిపని. ఆచార్యవినోబా ప్రసంగాలను విని దుర్మార్గులు, ఖూనీకోరులకు, దొంగలకు శిక్షలను రద్దుచేసి ఆ విధంగా చట్టాలను ధిక్కరించడంఘోరమైనవిషయం. ఇదితమకుగల అధికారాన్ని నిరంతరంగా దుర్వినియోగం చేయడమే కాగలదు.

"నేను పాలకవర్గపార్టీకి చెందినవాడినే అయినప్పటికీ న్యాయచట్టాలు ఈ విధంగా ధిక్కరించబడుతున్నప్పుడు చూస్తూ ఊర్కుండలేను. భారతదేశంలో ఇలాంటి పరిణామం జరగడం ప్రమాదకరం. అందువలన ప్రమాదకరమైన ఇలాంటి ప్రయోగాత్మక చర్యలకు దిగవలదని అందుకు సంబంధించిన వారందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

బందిపోటు దొంగల సమస్య

పరిష్కరించడం తనపర్యటన వుద్దేశ్యంకాదని శ్రీ వినోబా

ఆగ్రా, మే 8

ఆచార్య వినోబాభావే ఇక్కడకనివారంనాడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ బందిపోటు దొంగల సకుశస్యను పరిష్కరించేందుకుబందిపోటు దొంగలకు ఆలవాలమైన ప్రదేశాల్లో తాను పర్యటన జరపడంలేదని తెలియజేశారు.

"నా పర్యటన గంగానదీ ప్రవాహంలాగా వుంటుంది. తమ మురికి బట్టలను శుభ్రపరచుకొనగోరేవారు ఆ గంగా జలంలో శుభ్రపరచుకోవచ్చు.

"తమజీవితంలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించదలచిన బందిపోటు దొంగలు నా పర్యటనను అవకాశంగా తీసుకొనవచ్చును."

ఆచార్య వినోబాతో పండిత పంత్ భేటీ

ఆగ్రా, మే 7

కేంద్ర వ్యవహారాలమంత్రి పండితపంత్ నేడు మధ్యాహ్నం యిక్కడ ఆచార్య వినోబాభావేను కలుసుకొని ఒక గంట సేపు సంభాషణలు జరిపారు.

ఉత్తర ప్రదేశ్‌లోనూ, మధ్య ప్రదేశ్‌లోనూవున్న బందిపోటు దొంగలసమస్యను గురించి వారు ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.

పత్రికా విలేఖరులు పండిత పంత్‌ను కలుసుకొనగా ఆయన యిలాంటన్నారు: "రెండు సంవత్సరాలకు పైగా నేను ఆచార్య వినోబాభావేను కలుసుకొని వుండలేదు. ఇప్పుడు ఈ అవకాశాన్ని నేను వినియోగించుకొన్నాను."

డచ్ రాయబారికి ఇండొనేషియా క్షమాపణ

జకార్తా, మే 7

డచ్ రాయబారి భవనంలోకి కొందరు ఇండొనేషియా యువకులు జొరబడి, భవనానికి కొంత నష్టం కలిగించినందుకు ఇండొనేషియా ప్రభుత్వం నేడు క్షమాపణ తెలియజేసింది.

కామన్‌వెల్తు దృక్పథం

—నెహ్రూ

లండన్, మే 7

ప్రధాని నెహ్రూ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శిఖరాగ్ర సమావేశం పట్ల ప్రత్యేకంగా కామన్‌వెల్తు దృక్పథం అంటూ ఒకటి లేదనీ, వాస్తవానికి అసలటువంటి సూచనే లేదనీ అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"కామన్‌వెల్తు ప్రధాను లందరూ శాంతినే వాంఛిస్తున్నారు. ఉద్రిక్తత తగ్గాలనీ, నిరాయుధీకరణ కావాలనీ, అణ్వస్త్ర పరీక్షలు ఆగిపోవాలనే కోరుకుంటున్నారు. కాని, వివరాలను చర్చించుకోవాల్సి వచ్చేటప్పటికి అంతా మారుతుంది. అది వేరు విషయముగా వుంటుంది.

మొన్న బుధవారంనాడు దక్షిణాఫ్రికా ప్రతినిధి ఎరిక్‌లోతో కొంతమంది కామన్‌వెల్తు ప్రధానులు మాట్లాడినప్పుడు అక్కడ నేనూ పదిహేను నిమిషాలున్నాను. నే నప్పుడు యితర్ల వాదనలను వింటూ కూర్చున్నాను. కాని తర్వాత మలయా ప్రధాన మంత్రి టంకూ అబ్దుల్ రహ్మాన్ సమావేశంనుండి వాకౌట్ జరిపినప్పుడు మాత్రం నేనక్కడలేను.

ప్రశ్న: పోతే ఎరిక్‌లోతో యింకేమన్నా ఇష్టాగోష్ఠి చర్చలు జరపాలనుకుంటున్నారా?

నెహ్రూ: నాకు తెలిసినంతవరకు మరో సమావేశం అనేది వుటుందనుకోను.

"ఎరిక్‌లోతో గాని, మరొకరితో గాని ఎప్పుడైనా సరే మాట్లాడ్డానికి నాకేమీ అభ్యంతరం లేదు. ఎవరితోనైనా సరే చర్చలకుగాని, సంభాషణలకుగాని "లేదు" అనే ధోరణి మనదిగాదు" అని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఎలిజబత్ రాణి భారత పర్యటన

ప్రధాని నెహ్రూ మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ఎలిజబత్ రాణి భారతదేశం సందర్శించడం అనేది ఆమెకు తగిన వ్యవధి, పరిస్థితుల పూనికలను బట్టి వుంటుందన్నారు.

ఆయన యింకా ఇలా అన్నారు:

"రాణిని భారతదేశం సందర్శించవలసిందిగా నేను ఆహ్వానించాను. అసలు ఆహ్వానం అనేది మా రాష్ట్రపతినుండి మాత్రమే రావాలికదా, నే నేదో సూచాయగా చెప్పగలను అంతే.

"గత కొన్ని సంవత్సరాలుగా మేమనేక దేశాల అధినేతలకు స్వాగతం చెప్పాం. కాబట్టి భారత దేశాన్ని బ్రిటిష్ రాణి సందర్శించడం మామూలే గదా. అందుకెట్టిఆటంకమూవుండదు."

ప్రశ్న: రాణినిరమ్మని ఆహ్వానించవలసిందిగా మీ రేమై నా రాష్ట్రపతికి సలహాయిచ్చారా?

నెహ్రూ: (నవ్వుతూ) రాష్ట్రపతికి సలహా యిచ్చేవాణ్ణి నేనొక్కణ్ణేకాదు. నా మంత్రివర్గ సహచరులు కూడా వున్నారు గదా.

విమాన సంఘటనపై విచారణ

పాకిస్తాన్ ప్రకటన

లండన్, మే 8

సోవియట్ రాకెట్‌చే కూల్చివేయబడిన అమెరికా విమానం సోవియట్ సీమాతిక్రమణకేనే ముందు పెషావర్‌లో కొంతసేపు ఆగిందనే సోవియట్ ఆరోపణనుగూర్చి విచారణ జరిపిస్తామని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇక్రముల్లా క్రింది ప్రకటన చేశారు.

"రష్యాలో కూల్చివేయబడిన అమెరికా విమానం పెషావర్‌లో ఆగిందో లేదో ప్రస్తుతం మావద్ద సమాచారంలేదు.

ఈ ఆరోపణనుగూర్చి విచారణ జరపాలని ఉత్తర్వు జేశాము.

ఈ ఆరోపణ నిజమే అయితే, ఇటువంటి సంఘటనలు జరుగకుండా అమెరికా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా మా తీవ్రనిరసన తెలియజేశాము.

తమ దేశ సరిహద్దులు దాటిపోయిన విదేశ విమానాల గమనంపై ఆయా దేశాలకు ఎలాంటి కంట్రోలు ఉండదు

అయినప్పటికీ విమానాలు విదేశాల సీమాతిక్రమణ జేయడం మాకు కొత్తకాదు. నిజానికి ఉత్తరం వైపునుండి వచ్చిన విమానాలు మా దేశ సరిహద్దులను ఉల్లంఘించిన ఘటనలు అనేకం వున్నాయి."

పాకిస్తాన్ విదేశాంగమంత్రి కావన్ వెల్తు ప్రధానులు సమావేశానికి పోల్గొనడానికి వచ్చిన ఆయూబ్ ఖాన్ పరివారంలో వున్నారు.

కృశ్చేవ్ ఆరోపణ నిరాధారమని కరాచీ నుండి ప్రకటన

కరాచీ, మే 8

ఇటీవల సోవియట్ భూభాగంపై ఎగిరిన అమెరికా విమానం పెషావర్‌లో మూడురోజులపాటు వున్నదని కృశ్చేవ్ చేసిన ఆరోపణ నిరాధారమయినదని పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి నే డన్నారు. అంతకుమించి ఏమీచెప్పడానికి ఆయనసిద్ధంగా లేరని తెలిసింది.

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజిద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును.

ఉచిత ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి.

Indian Homeopathic College (TAV) JULLUNDUR CITY

నరములు నిస్సత్తువా?

మామూలుగా భోజనంచేస్తూ, విశ్రాంతి తీసికొంటున్నాకూడా మీరు బలహీనముగాను, పాలిపోయినట్లుగాను పున్నట్లయితే... ప్రతి ఉదయం నేటి నుండియే ప్రారంభించండి!

చరక్ చ్యవనప్రాస

ధన్మము, మాత్రలు

(వెండిపూత) (అష్టవర్గముతోను)

విటమినులు సి & బి కాంప్లెక్స్‌నూ ఐరన్ & కాల్షియం గలిగియున్నది.

—: పాతతగిన వ్యాధులు :—

1. శారీరక, మానసిక అలసట.
2. అజీర్ణము, నిస్సత్తువం, రోగం నుండి కోలుకొనుటకు.
3. నరముల నిస్సత్తువవలన, క్రమాహార లోపమువలన కుమ్మించుట, మతిమాంద్యము.

పేడగల మందంపాపు లన్నింటిలో లభించును.

చరక్ బండార్, బొంబాయి-7

స్టాకిస్టులు: మహావీర్ మెడికల్ స్టోర్స్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్



బ్రిటన్ ఏకపక్ష చర్యగా అణుబాంబు విసర్జించాలి

లేబరుపార్టీ నాయకులపై పార్టీ ప్రముఖుల ఒత్తిడి

లండన్, మే 8

అణుబాంబులను విసర్జిస్తూ బ్రిటన్ ఏకపక్ష నిర్ణయం చేయాలని, ఈ విషయంలో బ్రిటిష్ లేబర్ పార్టీ ఖచ్చితమైన వైఖరి అవలంబించాలని బ్రిటిష్ లేబర్ పార్టీలోని కొంతమంది గౌయిట్‌స్కెల్ మొదలగు నాయకులను హెచ్చరించారు.

"మీరు అణ్వాయుధ విసర్జనకై గట్టిగా నిలబడి పోరాడనైనా పోరాడండి. లేక పోతే అలా పోరాడడానికి సిద్ధంగా వున్నవారికి స్థానమిచ్చి మీరు దిగిపొండి" అని వీరు నాయకులను హెచ్చరించారు.

సిడ్నీ సిల్వర్‌మన్ మొదలగు పార్లమెంటు సభ్యులు, ఇతర ముఖ్యులు కలసి చేసిన ప్రకటనలో ఇంకా ఇలా ఉంది:

"సంపూర్ణ అణ్వాయుధ నిరాయుధీకరణ ప్రారంభ మయేలా చూడాలి. ఈ విషయంలో ఐరాస ప్రణాళికను అమలు జరపవలసిన అవసరముంది.

బ్రిటిష్‌భూభాగంపైఅణ్వాయుధాలు తయారుచేయడం, పరీక్ష చేయడంవాటిని నిల్వయుంచటం నిర్మిబంధంగా వదలుకొంటున్నామని మనం ప్రకటించాలి. నేడు దేశానికి అవసరమయిన విధానమిదే. ఈ విషయంలో లేబరుపార్టీ చొరవతీసుకొని దేశానికి దారి చూపాలి."

బ్రిటన్ ఏకపక్ష చర్యగా అణుబాంబు విసర్జన చేయడానికి బ్రిటిష్ లేబరుపార్టీ నాయకత్వం వ్యతిరేకం. వీరిప్రధానంపట్ల ఇటీవల లేబరుపార్టీలో తీవ్రఅసంతృప్తి బయలుదేరింది. దేశంలోని కార్మిక సంఘాలలో పెద్దవయిన రవాణా కార్మికులు, ఇంజనీయర్లయూనియన్ మొదలగువని అణుబాంబును నిషేధించాలని ఉద్యమం ప్రారంభించాయి. లేబర్ పార్టీ ముఖ్యులపై ప్రకటన చేయడంతో ఈ ఉద్యమం మరింత బలపడుతుందని పరిశీలకులంటున్నారు.

నాగాతిరుగుబాటు దారులకు, అస్సాం సాయుధ పోలీసులకు శుక్రవారంనాడు జరిగినఘర్షణలో ఎనిమిదిమంది నాగా జాతీయులు చనిపోయారు.

ఘనా అహ్వానం ఉపసంహరణ

—ఎరిక్ లోతో

లండన్, మే 7

ఘనా రావలసిందిగా తనకు ఇచ్చిన ఆహ్వానాన్ని ఘనా ప్రధాని డా॥ నుక్రుమాగత్రవారంలో ఉపసంహరించుకొన్నారని నే డిక్కడ దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి ఎరిక్ లో తెలియజేశారు.

డా॥ నుక్రుమా యీ పనిని కొందరు కామన్వెల్తు ప్రధానుల సమక్షంలోనే చేశారనికూడ ఎరిక్ లో చెప్పారు.

డా. నుక్రుమా అన్న మాటలకు తాను ఆశ్చర్యపడ్డానన్నారు.

"కొంతసేపయిన తర్వాత, అంటే ఆయన మళ్లీ ఆలోచించుకొన్నమీదట నేను ఘనా వెళ్ళనట్లయితే ఘనా మంత్రి ఒకరు దక్షిణాఫ్రికా వెళ్ళడానికి వీలవుతుందనే హామీ వుండాలనీ, తద్వారా యీ రెండుదేశాలమధ్య దౌత్యసంబంధాలు ఏర్పడడానికి వీలవుతుందనీ డా. నుక్రుమా అన్నారు"ని ఎరిక్ లో తెలిపారు.

ఘనామంత్రి ఒకరు దక్షిణాఫ్రికాకు ఆహ్వానించబడే అవకాశముంటేనే దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి ఘనాదేశాన్ని సందర్శించవీలవుతుందని ఇక్కడ కామన్వెల్తు ప్రధానులసమావేశానికి వచ్చిన ఘనా ప్రతినిధివర్గ సభ్యులొకరు చెప్పినట్లు లండన్ పత్రికలు వ్రాశాయి. దానిపై మీ అభిప్రాయమేమిటని విలేఖరులు ఎరిక్ లోను ప్రశ్నించగా వారు పైవిధంగా తెలియజేశారు.

వ్యభిచార గృహాలపై పోలీసుల దాడి

విజయవాడ, మే 7

ఇక్కడ వివిధ ప్రాంతాలలోగల వ్యభిచార గృహాలపై మొన్న రాత్రి పోలీసువారు దాడిచేసి 35 మందిని వ్యభిచారనిర్మూలనచట్టంక్రింద అరెస్టు చేసి కేసుపెట్టారు.

ప్రణాళికను అనుసరించిన ఉత్పత్తి



దేశపు పరిశ్రమాభివృద్ధిలో ఎలక్ట్రిక్ మోటారుల డిమాండ్ క్రమేణా ముఖ్యముగా 50 నుండి 250 H.P. వరకు గల శ్రేణిలో వృద్ధిచెందుతూ వచ్చింది.

ఈ ఎక్కువ డిమాండుకు అనుగుణ్యంగా కిర్లోస్కర్ ఎలక్ట్రిక్ కంపెనీవారు ప్రణాళికను సిద్ధపరచి క్రమముగా ప్రతిసంవత్సరము పై శ్రేణిలో మోటారుల ఉత్పత్తిని అధికపరచారు.

ఈ అధిక మోటారుల ఉత్పత్తి ఫలితంగా విదేశపు మారకము నిగ్రహింపబడింది.

తయారీదారులు: కిర్లోస్కర్ ఎలక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్ బెంగుళూరు 3

సోల్ ఏజంట్స్: పార్రీ & కో. లిమిటెడ్
P. O. బాక్స్ నం 12 మద్రాసు-1
P. O. బాక్స్ నం 598 బొంబాయి-1
P. O. బాక్స్ నం 208 కలకత్తా-1
P. O. బాక్స్ నం 172 న్యూఢిల్లీ

తెండరు నోటీసు

వినుకొండ పంచాయతీఎగ్జిక్యూటివు ఆఫీసరుగారికి దిగువ తెల్పిన కొలతల పేమెంటు పైపులు సప్లయి చేయుటకు తా 28-5-60 తేదీసాయంత్రం 4 గంటల వరకు సీలుచేసిన టెండర్లు తీసికొనబడును. అదే రోజు 4-30 గంటలకు తెరవబడును. వివరములు ఆఫీసునకు వ్రాసికాని, స్వయముగా గాని వచ్చి తెలుసుకొనవచ్చును.

డయామీటరు అడుగులు అంగుళాలు	కావలసిన సంఖ్య	వెల్లించవలసిన డిపాజిట్టు
2' 0"	6 అ.పా. 6	50-00
1' 6"	" 12	"
1' 3"	" 12	"
1' 0"	" 12	"

ఎగ్జిక్యూటివు ఆఫీసరు, వినుకొండ
5-5-60.

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

తూర్పు గోదావరి డివిజను

కలప వేలం నోటీసు

గౌ॥ జిల్లా మేజిస్ట్రేటు వారు కలప డిపోలో నిల్వయుంచబడిన సుమారు 15,000 ఘ. అ. టేకు మారుజాతి కలప లాట్లు వారీగా ది 17-5-60 న ఉదయం 11 గంటలకు అవసరమైనచో మరుచటి దినములలోను అప్పారు గోదావరిజిల్లా ఫారెస్టు ఆఫీసరుగారి దేగాని, వారి అనుమతి పొందిన మరియొకరిదేగాని బహిరంగముగా వేలం చేయబడును.

పాడవలచినవారు ప్రతి లాటుకు రు 500/- ల చొప్పున పాటకు పూర్వమే ధరావతు కట్టవలెను. హెచ్చు పాటదారుడు పాట అనంతరము అదే రోజు పాయింత్రములోగా పాట మొత్తంలో 10 వ భాగము సొమ్ము చెల్లించవలెను. ఇతర వివరములకు జిల్లా ఫారెస్టు ఆఫీసులోగాని, సబ్డివిజనల్ డిపో రేంజి ఆఫీసులోగాని తెలిసికొనవచ్చును.

సం. ఎ. కె. మాగూర